RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# ఉదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 12 ‖ సంచిక : 178 ‖ ఆదిలాబాద్ ‖ గురువారం, డిసెంబర్ 05, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

### కొనుగోలు కేంద్రాల్లో వివరాలు పక్కాగా నమోదు చేయాలి

జగిత్యాల, డిసెంబర్ 4(ఎ.ఎం.ఎస్): ఐకేపీ కేంద్రంలో వివరాలు పక్కాగా నమోదు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పెగడపల్లి మండలం ఐతుపల్లి గ్రామంలో ఐకేపీ ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి పి. మధు సుధన్, ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

### ప్రయాణీకుల సంఖ్య కనుగుణంగా బస్సులు పెంచాలి

ఖమ్మం, డిసెంబర్ 4(ఎ.ఎం.ఎస్): ప్రయాణీకుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు పెంచాలని, రద్దయిన రూట్లో బస్సులను పునరుద్ధరించాలని, కాలం చెల్లిన బస్సులను తీసివేసి నూతన బస్సులు ప్రవేశపెట్టాలిని డిమాండ్ చేస్తూ ఖమ్మం బస్ డిపో ముందు సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ వారు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.





# బొటానికల్ గార్డెన్ లో ప్రజాపాలనా విజయోత్సవాలు

## ముఖ్య అధితిగా హాజరైన సీఎం రేవంత్

హైదరాబాద్ : ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు"లో భాగంగా తెలంగాణ అటవీశాఖ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి బొటానికల్ గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమం లోపాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు,ప్రారంభోత్సాలు చేసిన సీఎం. ఫారెస్ట్ అండ్ ఎకో టూరిజం డెవలప్ మెంట్ ఆఫీస్ కు శంకుస్థాపన..కొత్తగూడెం – పాల్వంచ డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్, సత్తుపల్లి డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్ లను వర్చువల్ గా ప్రారంభించిన ముఖ్యమంత్రి. వృక్ష పరిచయ క్షేత్రం ప్రారంభం... వర్చువల్ వైల్డ్ లైఫ్ సఫారీ, ఎఆర్ విఆర్ బిల్డింగ్ ప్రారంభం... తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ నూతన వాహానాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి...కార్యక్రమంలో పాల్గొన మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి.



## అకాలీ దళ్ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్ పై హత్యాయత్నం

అమృత్‌సర్ డిసెంబర్ 4 : అకాలీ దళ్ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్ బుధవారం అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయం వెలుపల 'సేవాదార్' కర్తవ్యం నిర్వహిస్తుండగా ఒక మాజీ ఉగ్రవాది ఆయనపై కాల్పులు జరిపాడు. కాని మఫ్టీలో ఉన్న ఒక పోలీస్ అధికారి అతనిని లొంగదీసుకోవడంతో అతని యత్నం విఫలమైంది. 2007 నుంచి 2017 వరకు పంజాబ్‌లో ఎస్ఎడి ప్రభుత్వం చేసిన 'తప్పులకు' బాదల్ ప్రాయశ్చితం రెండవ రోజు వార్త సేకరణ కోసం స్వర్ణ దేవాలయం వెలుపల సమీకృతమైన మీడియా సిబ్బంది కెమెరాల్లో ఆ దాడి నిక్షిప్తమైంది. కాలు విరిగిన కారణంగా వీల్‌చైర్‌లో కూర్చున్న బాదల్ దిశగా షూటర్ నింపాదిగా నడుస్తూ, తన జేబులో నుంచి తుపాకీ తీయడం టెలివిజన్ ఫుటేజ్‌లో కనిపించింది. బాదల్ సమీపంలో నిల్చున్న మఫ్టీలోని పోలీస్ అధికారి ఒకరు వెంటనే జోక్యం చేసుకుని దుండగీడు చేతులు పట్టేశారు.ఆ గొడవలో ఒక తూటా బాదల్ వెనుక గోడకు తగిలింది. ఆయన గాయపడకుండా తప్పించుకున్నారు. ఆ వెంటనే శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (ఎస్‌జిపిసి) టాస్క్ ఫోర్స్ సభ్యులు జోక్యం చేసుకున్నారు. బాదల్‌కు జడ్ ప్లస్ భద్రత ఉన్నది. కాల్పులు జరిపిన వ్యక్తిని డేరా బాబా నానక్ నివాసి, ఒక మాజీ ఉగ్రవాది నారాయణ్ సింగ్ చౌరాగా పోలీసులు గుర్తించారు. దాడి అనంతరం అతనిని భద్రత అధికారులు అక్కడి నుంచి తీసుకువెళ్లారు. పోలీస్ అధికారి అప్రమత్తత కారణంగా బాదల్‌పై దాడి భగ్నమైందని అమృత్‌సర్ పోలీస్ కమిషనర్ గురుప్రీత్ సింగ్ భుల్లార్ చెప్పారు. 'నారాయణ్ సింగ్ చౌరాను అరెస్టు చేశారు. అతనిపై ఒక ఎఫ్ఐఆర్ నమోదైంది. దాడిలో వాడిన తుపాకీని స్వాధీనం చేసుకున్నారు' అని భుల్లార్ తెలియజేశారు. కేసును అన్ని కోణాల నుంచి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. చౌరాను ప్రశ్నించిన తరువాత దాడికి కారణం తెలియరాగలదని, అతను ఒక్కడే స్వర్ణ దేవాలయానికి వచ్చాడని భుల్లార్ చెప్పారు. స్వర్ణ మందిరం వద్ద భద్రత ఏర్పాట్లు తగినంతగా ఉన్నాయని, మత విశ్వాసాల కారణంగా అక్కడకు వచ్చేవారిని పోలీసులు తనిఖీ చేయజాలరని భుల్లార్ వివరించారు.

## రోశయ్య సమర్థత వల్లే తెలంగాణ మిగులు బడ్జెట్

### కొనియాడిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ డిసెంబర్ 4 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యపై సిఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. రోశయ్య సమర్థత వల్లే తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఏర్పడిందని సిఎం కొనియాడారు. బుధవారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహించిన రోశయ్య మూడో వర్ధంతి కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.రోశయ్య నిబద్ధత, సమర్థత వల్లే తెలంగాణకు రూ. 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ లభించిందని చెప్పారు. రోశయ్య తన ఛాంబర్‌కు పిలిపించుకుని తనకు విలువైన సూచనలు చేశారని గుర్తు చేసుకున్నారు. ప్రతిపక్షం తప్పక ప్రశ్నించాలని.. పాలకపక్షం పరిష్కరించాలని చెప్పారని.. ప్రజలకు మేలు కలిగేలా పాలకపక్షాన్ని నిలదీయాలని చెప్పారని సీఎం రేవంత్ అన్నారు.ఈ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు మంత్రులు కూడా పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో పేదవాడి సొంతింటి కల సాకారం

- లబ్ధిదారుల ఎంపికకు రంగం సిద్ధం
- పారదర్శకంగా ఎంపికకు మొబైల్ యాప్
- గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ
- 6వ తేది నుంచి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ
- ప్రతి మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాదు: తెలంగాణలో నిరుపేదలు ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న పేదవాడి సొంతింటి కల సాకారం కానుంది. బడుగు బలహీన వర్గాల మహిళలు ఆత్మ గౌరవంతో బతకాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో నీడలేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇండ్ల పథకం అమలుకు ఉన్న అవరోధాలను అధిగమిస్తూ అమలుకు అవసరమైన కార్యాచరణను వేగవంతం చేసిందని రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. "ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం, కాంగ్రెస్ అంటే ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ పేటెంట్. ఈ రోజు కూడా రాష్ట్రంలో ఏ గ్రామానికి పోయినా, ఏ తండాకు పోయినా, ఏమారుమూల ప్రాంతానికి పోయినా ఇందిరమ్మ ఇళ్ళే కనబడతాయి. ఈ ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలు ఒక వంతు అయితే, మేం కట్టించే ఇందిరమ్మ ఇళ్లు మరో వంతు. మేం గర్వంగా చెబుతున్నాం ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి ఇస్తామని చెబుతున్నాం. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండేలా ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా రాజకీయ ప్రమేయానికి తావు లేకుండా అర్హులైన వారిని ఎంపిక చేయడానికి వీలుగా మొబైల్ యాప్‌ను రూపొందించాం. ఈ యాప్‌ను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు గురువారం నాడు ఆవిష్కరించనున్నారు. లబ్ధిదారుల ఆర్థిక మరియు ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి స్వరూపం, కుటుంబ సభ్యుల వివరాలు, ఇంటి నిర్మాణానికి సంబంధించిన భూమి వివరాలు వంటి అంశాలు ఈ యాప్ లో ప్రధానంగా ఉండనున్నాయి. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వీలుగా ప్రతి గ్రామం, వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను ఏర్పాటు చేశాం. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఒక్కో ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. మహిళా పేరు మీద ఇండ్లు మంజూరు చేస్తున్నాం. ఈ ఇండ్లకు నాలుగు దశల్లో లబ్ధిదారులకు చెల్లింపులు చేస్తాం. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో జమ చేస్తాం. ఈ పథకం కింద నిర్మించే ఇండ్లు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణం, వంటగది, టాయిలెట్ సౌకర్యాలను కలిగి ఉంటాయి. గత ప్రభుత్వంలో ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండేది. ఇప్పుడు ఆవ్యవస్థను రద్దుచేసి లబ్ధిదారులే ఇళ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పిస్తున్నాం. లబ్ధిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా నిర్మించుకోవచ్చు. రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణాలను చేపడతాము.ఎన్నికల హామీకి కార్యరూపంఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాలలో దశల వారీగా సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు ప్రభుత్వం పూనుకుంది.మొదటి విడతలో భాగంగా ఈ ఏడాది నియోజకవర్గానికి 3500 నుంచి 4000 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఇండ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొదటి విడతలో నివాస స్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, రెండో దశలో ప్రభుత్వమే నివాస స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది.

వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాథలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కర్మాచారులకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నాం.హౌసింగ్ శాఖ పునరుద్దరణపేదలకు ఇండ్లు నిర్మించే హౌసింగ్ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఆ విభాగాన్ని మూసివేసి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖలలో విలీనం చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ ఈ శాఖను పునరుద్ధరించి లబ్దిదారుల ఎంపిక నుంచి ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణ వరకు అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంది. 296 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా హౌసింగ్ కార్పొరేషన్‌ను బలోపేతం చేశాం.ఉమ్మడి రాష్ట్రంలో ఆ నాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో 2006–2007లో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించింది. తెలంగాణ ప్రాంతంలో 2006–2007 నుంచి 2014 వరకు 23,85,188 ఇండ్లను మంజూరు చేయగా 19,32,001 ఇండ్లను పూర్తి చేసింది. 4,53,187 ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉండగా బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసింది" అని అన్నారు.

## హైకోర్టులో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి ఎదురుదెబ్బ

హైదరాబాద్ డిసెంబర్ 4 : హైకోర్టులో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. లగచర్ల ఘటనలో రిమాండ్‌ను సవాల్ చేస్తూ నరేందర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు పట్నం నరేందర్‌రెడ్డి క్వాష్ పిటిషన్ కొట్టివేసింది.కాగా, లగచర్లలో ఫార్మా విలేజ్ కోసం భూసేకరణపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్ పై కొందరు దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. అయితే, ఈ ఘటన వెనుక పట్నం నరేందర్ రెడ్డి హస్తం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని కొండగల్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యేకు జడ్జీ రిమాండ్ విధించారు. దీంతో ఆయనను పోలీసులు జైలుకు తరలించారు.

ఇటీవల ఆయన రిమాండ్ గడువు ముగియడంతో మరోసారి పొడిగించింది కోర్టు. ఈ క్రమంలోనే రిమాండ్ ను సవాల్ చేస్తు వేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది.

## రిజర్వేషన్ల వర్గీకరణ వివాదాలతో మనువాదులకు అవకాశమివ్వొద్దు

హైదరాబాద్ : రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లను కాపాడుకుంటూ, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన ఈ తరుణంలో రిజర్వేషన్ల వర్గీకరణ అంశంపై గత మూడు రోజులుగా ఎంఆర్‌పీఎస్ మరియు మాలమహానాడు బల ప్రదర్శనలు చేసి, ఒకరినొకరు విమర్శించుకుని, ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. సమాజంలో కుల వ్యవస్థ బలంగా వేళ్ళూనికుని ఉన్న ఈ దశలో మాల, మాదిగల పేరుతో వైషమ్యాలు రెచ్చగొట్టి, వారి ఐక్యతను దెబ్బతీయడం సమంజసం కాదు. సామాజిక న్యాయం సాధించుకునేందుకు ఇది ఆటంకమవుతుంది.

అనైక్యతకు గురిచేసే ఇలాంటి పరస్పర ఆరోపణలు చేసుకోవడం సరైందికాదని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ భావిస్తున్నది. ఈ వివాదాలు మతోన్మాదులకు, మనువాదులకు అవకాశమిచ్చి ఎస్సీ, ఎస్టీలను, అన్ని ఉపకులాలను అణగదొక్కటానికే దారితీస్తుంది. పరిస్థితులను అర్థం చేసుకుని, సంయమనం పాటించాలని సీపీఐ(ఎం) విజ్ఞప్తి చేస్తున్నది.

## ప్రజల ఆకాంక్షలు తీర్చడమే అసలు సవాల్

ఫడ్నవీస్



ముంబయి డిసెంబర్ 4 : దేవేంద్ర ఫడ్నవీస్ మహారాష్ట్ర బిజెపి శాసనసభా పక్షం నేతగా బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం విధాన్ భవన్‌లో నిర్వహించిన శాసనసభా పక్షం సమావేశంలో ఫడ్నవీస్ (54) బిజెపి శాసనసభా పక్షం నేతగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, బిజెపి కేంద్ర పరిశీలకుడు విజయ్ రూపాని ప్రకటించారు.ఈ సందర్భంగా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలోనే అసలైన సమస్య ఉందని ఫడ్నవీస్ అన్నారు. తనపై నమ్మకం ఉంచినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి కూడా ఫడ్నవీస్ ధన్యవాదాలు తెలిపారు. 'మా బాధ్యత పెరిగింది. మేము మరింత కష్టపడి పని చేయాలి. మా నుంచి ప్రజల ఆకాంక్షలను సాఫల్యం చేయడమే ముందు ఉన్న పోరాటం. దీనిని సాధించేందుకు మా మిత్ర పక్షాలతో కలసి మేము కృషి చేయాలి' అని ఆయన చెప్పారు.భారతీయ జనతా పార్టీ 2019లో ప్రజల తీర్పు సాధించిందని, కానీ 'దానిని లాక్కున్నారు' అని ముఖ్యమంత్రి పదవి గురించి బిజెపితో సంబంధాలను ఉద్ధవ్ ఠాక్రే సారథ్యంలోని శివసేన తెంచుకుని, కాంగ్రెస్, అవిభాజ్య ఎన్‌సిపితో పొత్తుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడాన్ని ప్రస్తావిస్తూ ఫడ్నవీస్ పేర్కొన్నారు.

'మొదటి రెండున్నర సంవత్సరాలు మేము ప్రతిపక్షం లక్ష్యానికి గురయ్యాం, కానీ ఒక్క ఎంఎల్ఎ కూడా మమ్మల్ని వదలి వెళ్లలేదు. మేము 2022లో అధికారంలోకి వచ్చాం, ఇప్పుడు, మేము ఈ ఎన్నికల్లో అఖండ విజయం సాధించాం' అని ఫడ్నవీస్ తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీకి ఫడ్నవీస్ ధన్యవాదాలు తెలుపుతూ, 'ఒక పార్టీ కార్యకర్తగా పని చేసిన నా వంటి వ్యక్తిని ఈ పదవిలో మూడు సార్లు సేవ చేయడానికి ఎంపిక చేసినందుకు ప్రధానికి కృతజ్ఞుడిని. ఏక్ హై తో సేఫ్ హై, ఔర్ మోడీ హైతో ముంకిన్ హై (సమైక్యంగా ఉంటే మనం భద్రంగా ఉంటాం, మోడీతో ప్రతిదీ సాధ్యమే)' అని అన్నారు.

# సంపాదకీయం

## అదానీకి ఎదురుందా!

రాష్ట్ర ప్రభుత్వం, డిస్కాములు 2021 డిసెంబరు మొదటి తేదీన సెకితో పిఎస్ఎ చేసుకున్న తరువాతనే సెకి అదాని ఎనర్జీ, అజూర్‌లతో పిపిఎలు చేసుకుంది. ఆ పిపిఎలను చేసుకున్నాక వాటి కాపీలను 30 రోజులలో డిస్కాంలకు, రాష్ట్ర ప్రభుత్వానికి సెకి ఇవ్వాలని పిఎస్ఎలో పొందుపరిచారు. ఆ పిపిఎలు పిఎస్ఎలో అంతర్భాగం అవుతాయని పిఎస్ఎలో (ఆర్టికల్ కె) పొందుపరిచారు. పిపిఎలో పొందుపర్చిన విధంగా అదాని, అజూర్‌కు సెకి పాటించాల్సిన బాధ్యతలను సెకికి యథాతథంగా డిస్కాంలు నెరవేర్చాలని పిపిఎలో (ఆర్టికల్ ఒ) పొందుపరిచారు. ఇలాంటి షరతుల వల్ల కొన్ని అంశాలు స్పష్టం అవుతున్నాయి. అదాని, అజూర్‌లతో సెకి పిపిఎలు చేసుకోవటానికి ముందే, అవి పిఎస్ఎలో అంతర్భాగం అవటం అంటే, రాష్ట్ర ప్రభుత్వం, డిస్కాంలు ఆ పిపిఎలలో భాగస్వాములు కావటమే. సెకి ద్వారా సౌర విద్యుత్ కొనుగోలు వ్యవహారంలో అదానితో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్న వాదన అర్ధరహితం, అవాస్తవం. పిపిఎలోని సెకి బాధ్యతలను డిస్కాంలు నెరవేర్చటం అంటే, ఆ బాధ్యతలేమిటో, వాటి పర్యవసానాలు ఏమిటో పరిశీలించకుండానే ఏకపక్షంగా, ముందే అంగీకరించటమే. అజూర్‌తో సెకి చేసుకున్న పిపిఎ కూడా తరువాత అదానికి బదిలీ అయ్యింది. పిపిఎని ఎపిఈఆర్‌సికి గాని, సిఇఆర్‌సికి గాని సెకి, డిస్కాములు సమర్పించలేదు. దానికి సిఇఆర్‌సి ఆమోదాన్ని కోరలేదు. సెకిని మధ్యలో విద్యుత్ సేకరణదారు (ఇంటర్‌మీడియరీ ప్రొక్యూరర్) అని పిఎస్ఎలో పేర్కొన్నారు. టెండరు షరతులను మార్చేందుకు అనుమతిస్తూ, స్పష్టీకరణలు ఇస్తూ కేంద్ర నూతన, పునరుత్పత్తి ఇంధన మంత్రిత్వ శాఖ పలుమార్లు లేఖలు, నోటిఫికేషన్లు జారీ చేసింది. ఇవన్నీ అదాని గ్రూపునకు అనుచిత లబ్ధి చేకూర్చటానికి ఉద్దేశించినవే. వాటి ప్రాతిపదికన అదానికి అనుగుణంగా సెకి చేసిన టెండరు షరతులలో మార్పులు చెల్లుతాయని వాదించారు. ఆ ప్రకారం అదానికి సెకి చెల్లించాల్సిన రేటును 2022 ఏప్రిల్ 2న జారీ చేసిన ఉత్తర్వులో నిర్ధారించింది. కేంద్ర మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలు, వివరణల ప్రకారం ఆ మార్పులు చెల్లుతాయని పేర్కొంది. సిఇఆర్‌సి ఆ విధంగా ఆమోదం తెలిపింది గనుక, ఆ మార్పులన్నీ న్యాయపరంగా చెల్లుతాయని ఆ ఒప్పందం సమర్ధకులు వాదించవచ్చుగాని, అవన్నీ అదానీకి అనుచిత లబ్ధి చేకూర్చడానికి దారితీసినవనే వాస్తవాన్ని అవి మరుగుపర్చజాలవు. సిఇఆర్‌సిలో సెకి దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రతివాదులుగా ఉన్న ఎపిడిస్కాములు, రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్లు కూడా దాఖలు చేయకుండా, వాదనలు చేయకుండా మౌనం పాటించడం గమనార్హం. అంటే, సెకి ఈ పిటిషన్‌లో కోరిన వాటిపై తమకేమీ అభ్యంతరాలు లేవని అవి అంగీకరించినట్లయింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, టిడిపి నాయకుడు, ప్రస్తుత ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆ పిటిషన్‌లో లేవనెత్తిన అభ్యంతరాలను సిఇఆర్‌సి తోసిపుచ్చింది. వారిద్దరూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లపై వచ్చే తీర్పుకు లోబడి తమ ఉత్తర్వులు ఉంటాయని సిఇఆర్‌సి, ఎఇపిఈఆర్‌సి పేర్కొన్నాయి. పిఎస్ఎకు ఆమోదం కోరుతూ డిస్కాంలు ఎపిఈఆర్‌సిలో దాఖలు చేసిన పిటిషన్‌కు జతచేసిన పత్రాలలో సెకి, అదాని మధ్య చేసుకున్న పిపిఎ కాపీని చేర్చలేదు. పిపిఎ పిఎస్ఎలో అంతర్భాగం అవుతుందని పిఎస్ఎలో పొందుపర్చినప్పటికి, ఆ పిపిఎకి సిఈఆర్‌సి ఆమోదం పొందనప్పటికి, ఎపిఈఆర్‌సి ఆ పిఎస్ఎకు 2024 ఏప్రిల్ 20వ తేదీన ఇచ్చిన ఉత్తర్వులో ఆమోదం తెలిపింది. కమిషన్ పరిశీలన చేసిన తరువాత పిఎస్ఎ లోని షరతులన్నీ ప్రామాణిక ఫార్మాట్‌లకు అనుగుణంగా ఉన్నాయని, అవి అన్యాయమైనవి కావని, సమ్మతమం లేనివి కావని, ఏ స్టేకహోల్డర్ల ప్రయోజనాలను దెబ్బతీయటం లేదని ఎపిఈఆర్‌సి ఉత్తర్వులో అభిప్రాయపడింది. ఎపిఈఆర్‌సి ఆ పిటిషన్‌పై ప్రజల నుండి అభ్యంతరాలను కోరలేదు. బహిరంగ విచారణలు జరపలేదు. ఏకపక్షంగా ఆమోదం తెలిపింది. పిఎస్ఎలో అంతర్భాగంగా చూపబడినా, పిపిఎ లోని షరతులను కమిషన్ పరిశీలించిన దాఖలాలు లేవు. కమిషన్ ఉత్తర్వులో వాటి ప్రస్తావన కూడా లేదు. కమిషన్ ఆమోదం లేకుండా పిఎస్ఎలో అమలులోకి రాదని పేర్కొన్న ఎపిఈఆర్‌సి, సంబంధిత కమిషన్ ఆమోదం లేకుండా పిపిఎ అమలు లోకి వస్తుందా, అది పిఎస్ఎలో అంతర్భాగమవుతుందా అనే అంశాన్ని పరిశీలించలేదు, స్పష్టం చేయలేదు. అదాని, సెకి మధ్య పిపిఎ పత్రం ఇప్పటికీ బహిరంగం కాలేదు. ఇలాంటి పద్ధతుల్లో పిపిఎలు, పిఎస్ఎలు చేసుకుంటే వివాదాలకు తావుంటుంది. పిపిఎ లోని షరతుల ప్రకారం భవిష్యత్‌లో అదాని అదనపు క్లెయిమ్‌లు చేసే అవకాశం వుంటుంది. డిస్కాములపై అదనపు భారాలు పడే అవకాశాలు వుంటాయి. వాస్తవానికి, ఎన్‌టిపిసి ద్వారా రాయలసీమలో సోలార్ పార్కులలో నెలకొల్పిన ప్రాజెక్టుల నుండి సౌర విద్యుత్ కొనుగోలుకు డిస్కాంలు చేసుకున్న ఇలాంటి పిఎస్ఎలలో వివాదాలు తలెత్తి, కేసులు నడుస్తున్నాయి. విద్యుత్ కొనుగోలుకు దీర్ఘకాలిక కాంట్రాక్టు కింద ట్రేడింగ్ మార్జిన్‌ను (ఇక్కడ సెకీకి ఇచ్చే కమిషన్) డిస్కాములు, విద్యుత్ అమ్మకందారు పరస్పర అంగీకారంతో నిర్ణయించుకోవాలని ట్రేడింగ్ లైసెన్సు రెగ్యులేషన్ పేర్కొంటున్నది. అయినప్పటికి, డిస్కాంలు అలాంటి ప్రయత్నం చేసి సెకి కమిషన్‌ను తగ్గించడానికి ఒప్పించే ప్రయత్నం చేసిన దాఖలాలు లేవు. సౌర విద్యుత్ ఉత్పత్తిదారులకు సెకి ఎస్క్రో అకౌంటు లేదా లెటర్ ఆఫ్ క్రెడిట్ ఏర్పాటు చేయటంలో విఫలమైతే, ట్రేడింగ్ మార్జిన్‌ను యూనిట్‌కు 2 పైసలకు పరిమితం చేయాలని రెగ్యులేషన్‌లో పేర్కొన్నారు. సెకి, డిస్కాముల మధ్య కుదిరిన పిఎస్ఎలో ఐఎస్‌టిఎస్ చార్జీలు, అంతర్రాష్ట్ర ప్రసార నష్టాలకు మినహాయింపు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు అంతర్భాగమని పేర్కొన్నారు. అయితే, ఆ మినహాయింపులను పొందాల్సిన బాధ్యత ఎవరిదనేది స్పష్టం చేయలేదు. అదాని సౌర విద్యుత్ కొనుగోలు వ్యవహారమంతా. ఆశ్రిత పెట్టుబడిదారి విధానంతో మోడీ ప్రభుత్వ అండతో అదాని ఆడింది ఆట, సెకి పాడిందే పాటగా, రాష్ట్ర ప్రభుత్వం, డిస్కాంలు, నియంత్రణ కమిషన్‌లు వాటికి వంత పాటగా నడిచింది.

# నేలను పరిరక్షించడం సామాజిక బాధ్యత




ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 5న ప్రపంచ నేల దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజు మట్టిని రక్షించడానికి, దాని ప్రాముఖ్యతను గుర్తు చేసుకోవడానికి మనకు గొప్ప అవకాశం. నేల మానవజాతి జీవనాధారంగా ఉంది. తినే ఆహారం, ధరించే దుస్తులు, నివసించే ఇళ్లు అన్నీ ఈ నేలపైనే ఆధారపడి ఉంటాయి. అందుకే, నేల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయడం అత్యవసరం. ప్రపంచ నేల దినోత్సవానికి సంబంధించిన ఆలోచన ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ సాయిల్ సైన్సెస్ ద్వారా 2002లో మొదలైంది. థాయ్‌లాండ్ మహారాజు రామ IX జయంతి సందర్భంగా ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. 2013లో ఐక్యరాజ్య సమితి దీన్ని అధికారికంగా గుర్తించింది. ప్రతి ఏడాది ప్రత్యేక థీమ్ ప్రకారం ఈ దినోత్సవం జరుపుకుంటారు. 2024 సంవత్సరానికిగాను థీమ్: " Soils where food begins ". ఈ థీమ్ మన ఆహార ఉత్పత్తిలో నేల కీలక పాత్రను తెలియజేస్తుంది. ప్రపంచంలోని 95% ఆహారం నేల నుంచే ఉత్పత్తి అవుతుంది. పంటల పెరుగుదల, నాణ్యత అన్నీ మట్టిపై ఆధారపడి ఉంటాయి. మట్టి కార్బన్ ను గ్రహించి గ్లోబల్ వార్మింగ్ తగ్గించడంలో సహాయపడుతుంది. పర్యావరణ సమతుల్యతకు నేల కీలకమైన ఆవాసం. నేల ద్వారా వర్షపు నీరు భూగర్భ జలంగా నిల్వ అవుతుంది. నీటిని శుద్ధి చేయడంలో కూడా నేల పాత్ర ఉంటుంది. లక్షలాది సూక్ష్మజీవులు, ఇతర జీవులు మట్టిలోనే నివసిస్తాయి. జీవాలు మట్టిని సారవంతంగా ఉంచుతాయి. నేల ఎదురు చూస్తున్న ప్రమాదాలలో ప్రధానంగా...పారిశ్రామిక వ్యర్థాలు, రసాయన ఎరువులు, ప్లాస్టిక్ వాడకం వల్ల మట్టిలో కాలుష్యం పెరుగుతోంది. అడవులను నరికి వేయడం వల్ల నేల ఎర్రబడుతోంది, కోతకు గురవుతోంది. నిరంతరం అదే భూమిలో పంటలు పండించడం వలన నేల సారం కోల్పోతోంది. భూమి క్షీణించి పంటలు పండించలేని స్థితికి చేరడం ఎడారీకరణకు దారి తీస్తుంది. నేలను పరిరక్షించే మార్గాలలో ప్రధానంగా...రసాయన ఎరువులకు బదులుగా సేంద్రీయ ఎరువులను ఉపయోగించడం ద్వారా నేల సారాన్ని పెంచడం, పంటల మిగులు భాగాలను మట్టిలో కలపడం. అడవులను పెంపొందించడం, పచ్చదనం ద్వారా నేల ధ్రువ్యతను నియంత్రించడం. నీటిని ఆవసరానికి అనుగుణంగా మాత్రమే ఉపయోగించడం. వర్షపు నీటిని సేకరించి భూగర్భ జలాలను నింపడం. ప్రపంచ వ్యాప్తంగా... వివిధ దేశాల్లో వివిధ కార్యక్షేత్రాలపై అవగాహన కార్యక్రమాలు, రైతులకు నూతన పద్ధతులపై శిక్షణ ఇవ్వడం. విద్యార్థులకు నేల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం జరుగుతాయి. మన భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలంటే,

మట్టిని రక్షించడం అత్యంత ముఖ్యం. "నేల కాపాడితేనే జీవితం కాపాడినట్లే" అనే నినాదం ప్రతి ఒక్కరూ గుర్తుంచు కోవాలి. అందుకే, మనందరం కలిసి నేలను పరిరక్షించేందుకు ముందడుగు వేయాలి.

# వాలంటీర్లు జాతిహితులు



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచవ్యాప్తంగా మీలియన్ల స్వచ్ఛంద సేవకులు, అనేక వాలంటీరీ ఆర్గనైజేషన్లు తమ అమూల్య సమయాన్ని, అనుభవాన్ని, అపార ఆధునిక జ్ఞానాన్ని వెచ్చించి, నిస్వార్థ సేవాగుణాలను ప్రదర్శిస్తూ సమాజాభివృది, సంక్షోభ కూపాల్లో చిక్కిన జనాలకు చేయూతనిస్తూ తమ జీవితాలను సుసంపన్నం చేసుకోవడం హర్షదాయకమే కాదు, సదా అనుసరణీయం కూడా. ప్రపంచవ్యాప్త వాలంటీర్ల సేవలను గుర్తించిన ఐరాస 1985 నుంచి ప్రతి ఏట 05 డిసెంబర్ రోజున " అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల లేదా వాలంటీర్ల దినం" పాటించడం ఆనవాయితీగా మారింది. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు–2030ని సాకారం చేయడంలో వాలంటీర్ల పాత్రను కొనియాడడం, ప్రోత్సహించడం, ప్రపంచ శాంతి స్థాపనలో వారి కృషిని ప్రస్తుతించడం, మానవీయ చేతులకు దండం మపెట్టడం లాంటి అంశాలను చర్చించడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి.

చీకట్లను చిదిమే చిరు దివ్వెలు – వాలంటీర్లు:

స్థానిక, రాష్ట్ర, దేశ, ప్రపంచ స్థాయిల్లో నిరంతరం చొరవ తీసుకొని పరహితం కోరి సుస్థిరాభివృద్ధికి బాటలు వేస్తున్న వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థలు (ఎన్‌జిఓ) ఎనలేని సేవలను అందించి అవసరార్థుల కన్నీళ్లను ఆప్యాయంగా తుడవడం అనాదిగా జరుగుతున్నది. యుద్ధాలు, సంక్షోభాలు, ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు, వాతావరణ మార్పులు, అసమానతలు విశ్వవ్యాప్తమైన నేటి ప్రపంచంలో స్వచ్ఛంద కార్యకర్తలు నలుదిశల్లో తమ వంతు సేవలను అందించడం కొనసాగుతోంది. ఐరాస గొడుగు కింద పలు దేశాల వాలంటీర్లు "పీస్‌కీపింగ్ ఫోర్స్" పేరున ఈ కార్యాలను నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 109 మిలియన్ల వాలంటీర్లు, 183 పౌర సంస్థల 13,186 మంది కార్యకర్తలు ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ సేవలను అందిస్తున్నారు. ఐరాస శాంతి స్థాపన దళంలో 51 శాతం మహిళలు, 29 శాతం యువత ఉండడం విశేషం.


ప్రపంచ స్థాయి సేవా సంస్థలు:

ప్రపంచ స్థాయిలో లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా దాదాపు 14 లక్షల వాలంటీర్లు, రోటరీ ఇంటర్నేషనల్ వేదికగా 14 లక్షల స్వచ్ఛంద సేవకులు ప్రపంచవ్యాప్తంగా అవసరార్థులకు సేవలు అందించడంలో ముందున్నారు. భారతీయ యువతలో సేవాగుణాన్ని నూరిపోయడానికి విద్యాలయాల్లో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ లాంటి సంస్థలు స్థాపించడం ముదావహం. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం తోడు కావడానికి సేవా ప్రవృత్తి పెంపొందించవలసిన అవసరం ఉన్నదని గమనించాలి.

మానవీయతే పరమ ధర్మమని, పరహితవే శక్తివంతమైన గుణమని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మానవ లక్షణమని తెలుసుకొని ఇతరుల జీవితాల్లో చీకట్లను తరమడానికి మనం ఓ చిరు దీపమై నిలుద్దాం, శాంతి స్థాపన మహా యజ్ఞంలో మనందరం పాలుపంచుకుందాం.

# ప్రజాసేవలో మేటి...

## రారెవరూ ఆయనకు సాటి...





రాజకీయాలలో రాణించడం అంత సులువేమీ కాదు. ప్రజలను నిత్యం అంటిపెట్టుకుని, వారి సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజా సేవకు అంకితం అయినా, ప్రజా ప్రతినిధులపై అసం తృప్తి ఉండడం అత్యంత సహజం. అందునా ఒక ప్రజా ప్రతినిధి తాను ప్రాతినిథ్యం వహిస్తున్న సెగ్మెంట్ ను కాకుండా, ఇతర నియోజక వర్గం నుండి గెలుపొందడం చాలా అరు దైన విషయమే. అలా మూడు నియోజక వర్గాల నుండి విజయం సాధించి రాష్ట్ర శాసనసభకు వెళ్ళిన అరుదైన నేతగా గుర్తింపు పొందారు వరంగల్ జిల్లాకు చెందిన హయగ్రీవాచారి. అంతే కాదు. నలుగురు ముఖ్యమంత్రుల వద్ద మంత్రిగా పని చేసిన ఘనతను దక్కించుకున్న గొప్ప ప్రజా ప్రతినిధి ఆయన. వాస్తవంగా హయగ్రీవాచారి వరంగల్ జిల్లా ధర్మసాగర్ వాసి. ఆయన స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గం జనరల్‌గా ఉన్నప్పుడు అక్కడ ఒకసారి గెలిచారు. అలాగే ధర్మసాగర్ నుండి రెండు సార్లు, హన్మకొండ నుంచి ఒక సారి గెలిచారు. హయగ్రీవాచారి 1916 నవంబర్ 25 న ధర్మసాగర్ గ్రామంలో జన్మించారు. తిరునగరి శ్రీనివాసా చార్యులు అండాళమ్మ ఆయన తల్లిదండ్రులు. మూడవ తరగతి వరకు ధర్మసాగర్ లోని వీధి బడిలో చదివారు. కాంతంరాజు, రావుల నరసింహారెడ్డి వద్ద పెద్దబాలశిక్ష చదివారు. ఆ తరువాత వారి కుటుంబం హన్మకొండ పట్టణంలో స్థిరపడింది. ఆ రోజుల్లో హైదరా బాద్ సంస్థానంలో ప్రతి జిల్లా కేంద్రంలో ఒక ఉన్నత పాఠశాల ఉండేది. ఉన్నత పాఠశాలల్లో చదివే రోజుల్లోనే హయగ్రీవాచారిపై జాతీయోద్యమ ప్రభావం తీవ్రంగా పడింది. 1932లో నిర్వహించిన కాకతీయ ఉత్సవాలు ఆనాటి యువకులను ఉత్సాహ పరిచాయి. ఎంతో మందిలో ఉత్తేజాన్ని నింపాయి. ఆ ఉత్సవాల నిర్వహణలో పర్సా రంగారావు, ఉదయ రాజుశిషగిరిరావు, ఆవంచ వెంకట్రావు, మాదిరాజు రామ కోటేశ్వర రావు, కాళోజీ రామేశ్వర రావులతో పాటు విద్యార్థి సేవాదళ బాధ్యునిగా హయగ్రీవాచారి పని చేశారు. 1935లో హయగ్రీవారి మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులై ఇంటర్ లో ప్రవేశించారు. హైదరాబాద్ చేరి చదువు మధ్యలోనే ఆపేశారు. ఆ తర్వాత ఆయన పూర్తి జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేశారు. వరంగల్లు అయ్యగారుగా ఆయన సుపరిచితులు. నిజాం వ్యతిరేక పోరాటం లో ప్రముఖ పాత్ర ఆయనది. స్వాతంత్రోద్యమంలో వరంగల్ నుంచి ఎదిగిన తొలితరం కాంగ్రెస్ నాయకుల్లో ఆయనొకరు. రాజకీయ సామాజిక రంగాల్లో ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీ వ్యవహా రాల్లో ఆయన తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకుడిగా గుర్తింపు పొందారు. నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా స్వామి రామానందతీర్థ నాయకత్వంలో పోరాటం సాగించిన కొద్దిమంది నాయకులలో ఆయన ఒకరు. ఆయనే తిరునగరి హయ గ్రీవాచారి. హైదరాబాద్ హిందీ ప్రచార సభ అధ్యక్షుడిగా, హిందీ ప్రతిష్టాన్ వ్యవస్థాపకులుగా హిందీ భాషకు ఆయన చేసిన సేవ ఎంతో గొప్పది. వరంగల్ పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించ డానికి హయగ్రీవాచా రి ఎంతో శ్రమించారు. ఆయన కృషి ఫలితం గానే వరంగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ వశమైంది. వయోజన ఓటింగ్ పద్ధతపై ఎన్నికైన వరంగల్ పురపాలక సంఘ తొలి అధ్యక్షుడిగా హయగ్రీవాచారి ఎన్నికయ్యారు. స్వాతంత్ర్యా నంతరం ఆయన చేపట్టిన తొలిపదవిగా, వరంగల్ పురపాలక సంఘం తొలి అధ్యకుడిగా పని చేశారు. హయగ్రీవాచారి అవిభాజ్య వరంగల్ జిల్లా నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, నలుగురు సీఎంల మంత్రివర్గంలో సభ్యుడిగా పనిచేశారు.

1972 నుంచి ఆయన మంత్రిగా పనిచేశారు. పీవీ నర్సింహారావు, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, టంగుటూరు అంజయ్య, భవనం వెంకట్రామిరెడ్డి మంత్రి వర్గాలలో ఆయన పనిచేశారు. ఆయన నిర్వహించిన పదవులను సమర్థవంతంగా చేశారనే పేరును సంపాదించు కున్నారు. పంచాయతీరాజ్, సాంకేతిక విద్య మొదలైన శాఖలను ఆయన నిర్వహించిన కాలంలో ఆయా శాఖలను సమర్థ వంతంగా నిర్వహించారని ఆయన పేరు తెచ్చుకున్నారు. 1962 శాసనసభ ఎన్నికలలో ధర్మసాగర్ నియోజకవర్గం నుండి, 1972 శాసనసభ ఎన్నికలలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి, 1978 శాసనసభ ఎన్నికలలో హనమ కొండ నియోజకవర్గం నుండి శాసనసభ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నిక య్యారు. మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖామంత్రిగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా వ్యవహరించారు. ఆంధ్ర ప్రదేశ్ స్వాతంత్ర్య సమరయోధుల సంఘానికి అధ్యక్షుడిగా కూడా ఇతడు కొంతకాలం ఉన్నారు. 1950–52లో వరంగల్ జిల్లా పారిశ్రామిక సలహా మండలి సభ్యులుగా జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కృషి చేశారు. సహకార ఉద్యమ వ్యాప్తి లోనూ, బలహీన వర్గాల పురోగతి లోనూ అయ్యగారి అసాధారణమైందని చెపుతుంటారు. హయగ్రీవా చారిని "అయ్యగారు" అని ముద్దుగా పిలుచు కునేవారు. ఆయన చేపట్టిన అనేక పదవుల ద్వారా అందివచ్చిన అవకాశాన్ని ఆయన సద్వినియోగం చేసుకున్నారు.

వరంగల్ పురపాలక సంఘం ప్రథమ చైర్మన్‌గా, మంత్రిగా పని చేస్తూ విభిన్న వర్గాల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ పలు నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనను ప్రత్యేక పాత్ర పోషించారని ఆయన అభిమాన కాంగ్రెస్ నాయకులు హయగ్రీవాచారి చేసిన సేవల్ని ఎల్లపుడూ గుర్తుచేసు కుంటారు. వరంగల్ జిల్లాలో వివిధ స్థాయిలో వివిధ అంశాలపై మహాసభలు నిర్వహించడంలో ఆయన పాత్ర కృషి చెప్పుకోదగింది. వరంగల్ పట్టణానికి పోచంపాడు నీళ్లు తీసుకువచ్చి వరంగల్, హన్మకొండ, కాజీపేట పట్టణాలలో మంచినీటి కొరత తీర్చటంలో హయగ్రీవాచారి ఎంతో కృషి చేశారని ఆయనకు పేరుంది. వరంగల్ జిల్లా బోర్డు వైస్ చైర్మనగా హయగ్రీవాచారి జిల్లా సర్వ తోముఖాభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకుంటారు. హయగ్రీవాచారి 1991, డిసెంబర్ 5వ తేదీన పీపుల్స్ వార్ గ్రూపు నక్సలైట్లచే హనుమకొండ లోని స్వంత ఇంటిలో హత మార్చ బడ్డారు.

# సిద్ధి పొందిన తాపసి జ్ఞానానంద

శాస్త్ర విజ్ఞానానికి, మత విశ్వాసాలను ఎప్పుడూ పొత్తు కుదిరని చాలా మంది భావన. అయితే ఆ భావన తప్పు అని నిరూపించారు, యోగి పుంగవులు, స్వామి జ్ఞానానంద. ఒక వైపు యోగాభ్యాసం కొనసాగిస్తూ, ధ్యాన నిమగ్నుడై, సమాధి స్థితికి చేరుకుని, విదేశాలలో భౌతకశాస్త్రం లో రేడియో ధార్మికత పై విశేష పరిశోధనలు చేసి, వివిధ పదవులు నిర్వహించి, కర్మయోగిగా ఖ్జిన శాస్త్ర రంగంలో విశేష కృషి చేశారు. ఆల్బర్ట్ అయిన్ స్టీన్ ,జగదీశ్ చంద్ర బోస్ ,స్వామి జ్ఞానానంద వంటి వారు ఆ రెంటికి ఉన్న అవినాభావ సంబంధాన్ని చక్కగా వివరిస్తూ రెండు ఒక దానికొకటి అవసరమని ,అప్పుడే మానవ జాతి పురోగతి అని విస్పష్టం గా చెప్పి ,ఆచరించి మార్గ దర్శనం చేశారు. మతం మరియు విజ్ఞాన సంశ్లేషణ మానవాళికి మేలు చేస్తుందని ఆయన నమ్మారు. యోగా సాధన మరియు సైన్స్ అధ్యయనం కొన్ని సారూప్యతలను కలిగి ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాథమిక యోగ అభ్యాసాలు అంటే మనస్సు మరియు శరీరంపై పాండిత్యం పొందడానికి ఒక వ్యక్తికి శిక్షణ ఇవ్వడం అని నొక్కి చెప్పారు. స్వామి జ్ఞానానంద పశ్చిమ గోదావరి జిల్లా భీమ వరం దగ్గర గౌరగనమూడి అగ్రహారం లో 1896 డిసెంబర్ 5 న జన్మించారు. అయన అసలు పేరు భూపతి రాజు లక్ష్మీ నరసింహ రాజు. తండ్రి రామ రాజు మహా వేద విజ్ఞానఖని. నరసాపురం టైలర్ హైస్కూల్ లో ప్రాథమిక మాధ్యమిక ఉన్నత విద్య నేర్చి , తణుకు లో చదివే రోజుల్లో 1908లో శ్రీ వాసు దేవానంద సరస్వతి ద్వారా "వాసు దేవ మంత్రం"ఉపదేశం పొందారు. నాటినుండి ఆద్యాత్మిక చింత నాను రక్తులై, వివాహం జరిగినా రామకృష్ణ పరమహంస లాగానే దాంపత్య జీవితం గడిపారు. తండ్రి లైబ్రరీలో ఉన్న అరుదైన వేదాంత గ్రంథాలన్నీ చదివి, దివ్యజ్ఞాన గ్రంథాలు రామకృష్ణ వివేకానంద గ్రంథాలు పఠించి బాలగంగాధర్ ఉపన్యాసాలతో ప్రేరితుడై అజ్ఞాతం గా ఉన్న త్యాగ వైరాగ్యాలు బయట పడి ,1917 డిసెంబర్ 21, న స్కూల్ ఫైనల్ పరీక్షా ఫలితాలలో నంబర్ కనపడ నందున, విరక్తితో ఇల్లు వదిలి అజ్ఞాతం లోకి వెళ్ళిపోయారు . ముందుగా నేపాల్ లోని బుద్ధుడి జన్మస్థలం లుంబిని వెళ్ళారు. ఆశ్రమాలలో నివసించి, అందుబాటులో ఉన్న ఆహారం తీసుకున్నారు. తర్వాత పదేళ్లు దేశ సంచారంలో , పెద్దల దర్శనలతో జీవితాన్ని చదువు కున్నారు. హిమాలయా లకు చేరి అక్కడ యోగాభ్యాసం చేస్తూ మరో పదేళ్లు సార్ధక జీవనం సాగించారు . వేదాధ్యయమాన్ని మాత్రం విడువ లేదు. పైగా అన్ని వేదోపనిషత్తుల సారాన్ని అవగాహన చేసి కొన్నారు . మానసిక వికాసం పొందారు. ఢిల్లీ , హరిద్వార్ మీదుగా ఋషీకేశ్ చేరి స్వర్గాశ్రమమ లో సాధన చేశారు . ఫలితంగా శ్రీ కృష్ణ పరమాత్మ సాక్షాత్కారం పొందేవారు. ఆయన తీవ్ర యోగ సాధన చూసి యోగి రాజ్ అనిసంబోధించే వారు. తర్వాత ఆబూ పర్వతం చేరి, గురు శిఖరం పై ఉన్న దత్తాత్రేయ గుహలో ఆరు నెలలు పశ్చిమోత్తాన ఆసనం లో సాధన చేసి, నీల కంఠ మహాదేవ్ లో హఠయోగ ప్రక్రియలు సాధించి, సవికల్ప సమాధి పొంది శ్రీ కృష్ణ దర్శన భాగ్యం పొందేవారు. రుషీ కేశ్ లో శరశ్చంద్ర అనే సిద్ధ పురుషుడు ఆయన 25వ ఏట ఉపదేశం చేసి "స్వామి జ్ఞానానంద "అనే దీక్షానామ మిచ్చారు. గురువుల అనుమతితో బారాముల్లా వెళ్లి సంత్ సింగ్ గుహలో నాలుగు నెలలు ప్రాణాయామ ఆసన ధ్యానాలు చేశారు. శ్రీనగర్ కాళీ పర్వతం పై గుహలలో కొంతకాలం తపస్సు చేశారు. జాడీ పురా యాపిల్ తోట కుటీరం లో ధ్యాననిమగ్నుడై నిర్వికల్ప సమాధిలోకి వెళ్ళేవారు. కైలాస మానస సరోవర యాత్రలు చేసి అక్కడకూడా తపమాచరించి, యోగ సాధన అనుభూతులను స్వామి జ్ఞానానంద 30పూర్ణ సూత్రాలుగా రాశారు .యోగా లో బేసిక్స్ నేర్చుకొంటే మనసు, మెదడు, శరీరాలపై పూర్తి స్వాధీనం కలుగుతుందని సోదాహరణంగా ఉపన్య సహించే వారు స్వామీజీ. 1920 లలో, మత ప్రసంగాలు ఇవ్వడం ప్రారంభించాతు. అనేక భక్తి కవితలు రాశారు. పూర్ణ శాస్త్రాలు అయన ప్రధాన సంకలనం. ఇక దృష్టి భౌతిక విషయాలపై ఉంచి, 1930 ప్రారంభంలో జర్మనీ వెళ్ళి, గ్రాడ్యుయేషన్ చేశారు. చార్లెస్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ డోల్జెక్‌తో కలిసి మూడేళ్లపాటు పని చేయడానికి చెకోస్లో వేకియాలోని ప్రేగ్‌కు వెళ్లారు. విశ్వ విద్యాలయంలో ఆయన పరిశోధన ఎక్స్–రే స్పెక్ట్రోస్కోపీలో ఖచ్చితమైన పద్ధతుల అభివృద్ధికి దారితీసింది. 1936 లో లివర్‌పూల్ విశ్వవిద్యాలయంలో న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగంలో పనిచేయడానికి అంగీకరించారు. 1940–43 మధ్య బీటా రే స్పెక్ట్రోస్కోపీపై ఆయన చేసిన కృషి ద్వారా పిహెచ్.డి. సాధించారు. తరువాత యుఎస్‌కు వెళ్లి మిచిగాన్ విశ్వవిద్యాలయంలో అనేక రేడియోధార్మిక ఐసోటోపులతో బీటా రే స్పెక్ట్రోస్కోపీపై తన పరిశోధనను కొనసాగించారు. 1939 నుండి వ్రాస్తున్న %–%హై వాక్యూమ్ 'పై తన పుస్తకం రాయడం పూర్తి చేశారు. భారత ప్రధాని నెహ్రూ ఆహ్వానం పై భారత దేశం వచ్చి, నేషనల్ ఫిజిక్స్ లేబరేటరి పరమాణు విజ్ఞాన పరిశోధనా విభాగం అధిపతిగా 17ఏళ్ళు సేవలందించారు. 1954లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పరమాణు భౌతిక విజ్ఞాన విభాగం మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసి, 10ఏళ్ళు ఆచార్యులుగా, శాఖాధ్యక్షులుగా పని చేసి, అంతర్జాతీయ ఖ్యాతిని సంపాదించారు. జూలై 1, 1956 న ప్రత్యేక న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగం ప్రారంభించ బడింది. 1958 నాటికి డిపార్టుమెంటుకు ఒక భవనం పూర్తయింది, అయన ప్రొఫెసర్, విభాగాధిపతిగా పదోన్నతి పొంది, 1965 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1965నుండి 69వరకు ఎందరికో మంత్రం దీక్ష అనుగ్రహించారు. స్వామి జ్ఞాపకార్థం పరమాణు భౌతిక శాస్త్రంలోని ప్రయోగశాలకు "స్వామి జ్ఞానానంద పరమాణు పరిశోధన ప్రయోగశాల" (%ాఖుఎఱ జీఖుఖుఖుఅఖు ాఖుఎశీత్ఞ్శీతీఅవం టశీతీ చీబఎశ్రీఞుతీ =వంఞుతీఎష్ట్ర%) గా నామకరణం చేశారు.

జ్ఞానానంద రచించిన పూర్ణ సూత్రాలు తెలుగులోకి అనువదించ బడ్డాయి. పరమాణు భౌతిక విజ్ఞాన ప్రాథమిక పాఠాలు, ఫిలాసఫీ ఆఫ్ యోగ, రాజయోగ గ్లిమ్సెస్, హై వాక్యూమ్ మొదలైనవి ఆంగ్లంలో ముద్రించబడ్డాయి. పదవీ విరమణ చేసిన తరువాత, ఆయనను ఎమెరిటస్ ప్రొఫెసర్‌గా నియమించగా, మరణించే వరకు ఆ పదవిలో కొనసాగారు. ఆచార్యోత్తములు, పరమహంస, దర్శనవేత్త, కర్మయోగి అయిన స్వామి జ్ఞానానంద 1969 సెప్టెంబరు 21 తేదీన సౌమ్య సంవత్సర భాద్రపద శుద్ధ దశమి ఆదివారం ఉదయం 7–45 గంటలకు 73వ ఏట పరమపదించారు.

# సంబరాలకెందుకు తొందర 6 హామీలు తీర్చు ముందర

## బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

ఊర్కొండ డిసెంబర్04(వుదయం ప్రతినిధి): బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉర్కొండ మండల కేంద్రము నుండి జడ్చర్ల వరకు బైకు ర్యాలీముచ్చర్ల జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఎన్నికల్లో మోసపూరిత హామీలను ఇచ్చి , మాయ మాటలు చెప్పి అధికారంలో వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ మరియు తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు ఆరు హామీలను అమలు చేయకుండా ఈరోజు సంబరాలు చేసుకోవడం జరుగుతుంది. ఇచ్చిన ఆరు హామీల్లో ఉచిత బస్సు అని చెప్పుకుంటూ ఈరోజు ఆ బస్సులు కూడా తిరగలేని పరిస్థితిలో బస్సుల పరిమితులను తగ్గించి ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం జరుగుతుంది , ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం దాటిపోతున్న ఏ హామీలను సక్రమంగా నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడం హాస్యస్పదం, సిగ్గుచేటు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మా నుండి హెచ్చరిస్తూ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణలు చెప్పి వెంటనే రెండు లక్షల రుణమాఫీ, రైతు బంధు, మహిళలకు రూ!! 2500, కళ్యాణ లక్ష్మి, తులం బంగారం, నిరుద్యోగ భృతి, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ప్రతి గ్రామానికి ప్రతి తండాకు బీటీ రోడ్లు వంటి హామీలను వెంటనే నెరవేర్చాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా తదుపరి కార్యక్రమాలు చేవడతామని హెచ్చరిస్తున్నాము. తెలంగాణ ప్రజల్లో వారి కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత రావడంతో మళ్లీ ప్రజలను మాయ మాటలు చెప్పి సంక్రాంతికి రైతుబంధు వేస్తున్నామని చెప్పి పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావడం జరుగుతుంది కాబట్టి తెలంగాణ ప్రజలు గమనించాలి ఈ యొక్క హామీలన్ని వారికి పబ్బం గడపడానికే కానీ ప్రజలకు మేలు చేయాలని తపన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు కాబట్టి ఇప్పటికైనా మీరందరూ ఆలోచించి వచ్చే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పాలని తెలియజేస్తున్నాను.



# మందకృష్ణ మాదిగ ని వ్యక్తిగతంగా విమర్శిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి-ఎమ్మార్పీఎస్

## -కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు

వనపర్తి డిసెంబర్4(వుదయం ప్రతినిధి):ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారిని వ్యక్తిగతంగా విమర్శిస్తున్న వర్గీకరణ వ్యతిరేకులారా ఖబర్దార్...తీరు మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వనపర్తి జిల్లా కమిటీ పక్షాన ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మంద నరసింహ మాదిగ,ఎంఎస్పి సీనియర్ నాయకులు మాదిగలు హెచ్చరించారు,వనపర్తి జిల్లా కేంద్రంలో కర్రెమ్మ గుడి దగ్గర అంబేద్కర్ యువజన సంఘం భవనంలో ఏర్పాటు చేసిన గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త, ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ..30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించిన యోధుడు మందకృష్ణ మాదిగ గారిని వర్గీకరణను వ్యతిరేకించే స్వార్ధపరులైన కొందరు మాల మనువాదులు రిజర్వేషన్ల దోపిడీకి మరిగి 58 కులాల వాటాను ఒక్క కులమే గత 30 సంవత్సరాలుగా అనుభవిస్తూ వ్యక్తిగతంగా మందకృష్ణ మాదిగ గారిని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రులు, సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం, ముఖ్యమంత్రులు,వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా,కుల,విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామ్యవాదులందరూ వర్గీకరణకు అనుకూలంగా ఉన్న విషయం తెలిసి కూడా స్వార్థ బుద్ధితో వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావడం కోసమే స్వలాభం కోసం పరేడ్ గ్రౌండ్లో మాలల సభను నిర్వహించారని అన్నారు,మందకృష్ణ మాదిగ గారి మీద ఇలాగే అవాకులు చవాకులు పేలితే వ్యక్తిగతంగా విమర్శిస్తే జరగబోయే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి,ఉ ంటుందని,హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మొలకలపల్లి పరశురాముడు, మాదిగ ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు పెరుమల్ల రామకృష్ణ మాదిగ. ఎమ్మార్పీఎస్ పానగల్ మండలం అధ్యక్షులు ఎర్రమన్ను బాలరాజు మాదిగ ,ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు మాదిగ,తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ -4 అభ్యర్థులకు ముఖ్యమంత్ చేతుల మీదుగా నియామక పత్రాలు

## జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు



గద్వాల నవంబర్04 (వుదయం ప్రతినిధి)జిల్లాలో టీజీపీఎస్సీ గ్రూప్ -4 పరీక్షల్లో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు తెలిపారు. బుధవారం ఐ.డి.ఓ.సి ఆవరణలో ఏర్పాటు చేసిన బస్సులను అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన- ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా పెద్దపల్లిలో జరిగే యువ వికాసం కార్యక్రమానికి గ్రూప్- 4 కు ఎంపికైన అభ్యర్థులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా నుండి ఎంపికైన 98 మంది గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేస్తారని తెలిపారు. జిల్లా ఐ.డి.ఓ.సి నుండి ఉదయం మూడు (3) ప్రత్యేక బస్సుల్లో అందరినీ పెద్దపల్లికి తీసుకెళ్తున్నారని తెలిపారు. ప్రయాణ సమయంలో అభ్యర్థులకు భోజనం, త్రాగునీటి వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ.వీర భద్రప్ప, ఎస్సి కార్పొరేషన్ ఈడి రమేష్ బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది

## ఎమ్మెల్యే సత్యనారాయణ రావు






జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 04(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.యువ వికాసం కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి బుధవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రూప్-4కు ఎంపికైన అభ్యర్థులకు పెద్దపల్లి సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేయనున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల మేరకు పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపట్టిందని తెలిపారు. మన జిల్లా నుండి ఎంపికైన 101 మంది గ్రూప్ 4 అభ్యర్థులను పెద్దపల్లిలో నియామకపు పత్రాలు తీసుకోవడానికి వెళ్లేందుకు మూడు ఉచిత బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరకాలంలో ఇప్పటివరకు 53 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు ఆయన వివరించారు. 10 వేలు ఉపాధ్యాయ పోస్టులు, 7,900 వైద్య సిబ్బంది పోస్టులను భర్తీచేసినట్లు తెలిపారు. ఉద్యోగాలు భర్తీకి ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారంగా లక్ష యాభై వేల పోస్టులను భర్తీచేయనున్నట్లు వెల్లడించారు. విద్యా, వైద్యం కీలకమని భావించిన ప్రభుత్వం ఈ రెండు రంగాలను రెండు కళ్లుగా భావించి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో పాఠ్య, నోటు పుస్తకాలు, ఏక రూప దుస్తులు అందచేసామని తెలిపారు. అదేవిధంగా, వసతిగృహాలలో ఉన్న విద్యార్థులకు 40% డైట్ చార్జీలను పెంచామని అన్నారు. రైతులకు మేలు చేసేందుకు 23 వేల కోట్ల రూపాయల రుణమాఫీ అమలు చేసిన ఏకైక ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వమని స్పష్టం తెలిపారు. ఈ సందర్భంగా గ్రూప్ 4 ఎంపికైన అభ్యర్థులు విధుల నిర్వహణలో అంకితభావంతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, నోడల్ అధికారి అవినాష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అరట్టు మహోత్సవ కార్యక్రమం

బోథ్, డిసెంబర్04(వుదయం ప్రతినిధి): తలమడుగు మండలం సుంకిడి గ్రామంలోని హరి హర క్షేత్రం అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వాములు బుధవారం అరట్టు మహోత్సవ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని పూల మాలలతో అందంగా ముస్తాబు చేసి పల్లకిలో ఉంచారు. అనంతరం ఆలయం నుంచి గ్రామంలోని పురవీధుల గుండా పల్లకి ఊరేగింపు చేపట్టారు. డీజే చప్పుల్ల నడుమ నృత్యలు చేస్తూ స్వామి వారి పల్లకిని ఘనంగా నిర్వహించారు.

## పొట్టపెల్లి లో దివ్యాంగుల సదస్సు



నిర్మల్ జిల్లా 4 డిసెంబర్ 2024 (వుదయం ప్రతినిధి)నిర్మల్ బస్ డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి ఆదేశాలమేరకు లక్ష్మణచంద మండలంలోని పొట్టపెల్లి గ్రామంలో అర్హులయిన 15 మంది దివ్యాంగులకు ప్రయాణములో 50% రాయితీ తో కూడిన బస్ పాసులను అందచేశారు. ఈ బస్ పాస్ పల్లెవెలుగు,ఎక్స్ ప్రెస్ బస్సులలో వినియోగించు క్లోజింగ్ బస్ పాస్ ఇంచార్జ్ టి. వి.రమణ తెలిపారు. కార్యక్రమములో సిర్గాపూర్ సాయరెడ్డి,నాగుల మారుతి రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,నరేష్ ,పొట్టేపల్లి దివ్యంగులు పాల్గొన్నారు.

## 6 చేతి పంపుల ఏర్పాటు కు భూమి పూజ చేసిన యూనిట్ హెడ్ బాల గిరిధర్



కాసిపేట డిసెంబర్ 4 (వుదయం విలేకరి)ఓరియంట్ సిమెంట్ దేవాపూర్, యూనిట్ హెడ్ బాల గిరిధర్ , వేసవిలో ఏర్పడే నీటి ఎద్దడిని దృష్టిలో ఉ ంచుకొని గ్రామ పెద్దల తో కలిసి బుధవారం గట్రాపల్లి గ్రామపంచాయతీ లోని తుడుం గూడెం, గట్రాపల్లి గ్రామం, ఇప్పల గూడెం, సాలెగూడ గ్రామల తో ఆరు బోర్వెల్స్ (చేతి పంపులు) వేయడానికి భూమి పూజ చేశారు మొదట తుడుం గూడెం గ్రామం లో బోరు వేయడంతో ప్రారంభించారు . ఈ ఆరు బోర్ వెల్స్ సీ సి. ఎస్.ఆర్ నిధులతో ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఈ రెండు రోజుల లో పనులు పూర్తి చేయాలని సివిల్ డిపార్ట్మెంట్ అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ జిఎం హెచ్ ఆర్ ఆనంద్ కులకర్ణి , సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు గ్రామ పెద్దలు అర్క జైతు సిడం జైతు స్థానిక మాజీ సర్పంచ్ పెంద్రం రాజు సిడం గణపతి మడావి మాణిక్ రావ్ పెంద్రం ప్రభాకర్ తుంద్రాం ఆర్జు తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన బీఆర్ఎస్వీ నేతలు.

-విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేయరాదు.

-ఫుడ్ పాయిజాన్ లు జరగకుండా చూడాలి

-పురుగులు, బొద్దింకలు లేకుండా పుష్టికరమైన భోజనం అందించాలి.





హైదరాబాద్, డిసెంబర్04వుదయం ప్రతినిధి): కస్తూర్భా గాంధీ విద్యార్థినిలతో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు యస్.శ్రావణ్ కుమార్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ ఐపిఎస్, మాజీ గురుకులాల కార్యదర్శి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు గురుకులాల బాట కార్యక్రమంలో భాగంగా ఈ రోజు వనపర్తి జిల్లా గోపాలపేట మండల కేంద్రంలోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయాన్ని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు యస్.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలను సందర్శించిన రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితితులలో గురుకులాల్లో కానీ, కస్తూర్భా గాంధీ పాఠశాలలో కానీ, గ్రామాల్లో ఉ ండే ప్రభుత్వ పాఠశాలలో కానీ,ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్లో కానీ ఫుడ్ పాయిజాన్ జరిగి విద్యార్థులు ఎందరో అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు.ప్రభుత్వం చాలీచాలని మెస్ చార్జీలు ఇవ్వడంతో విద్యార్థులకు సరిపడా భోజనం అందడం లేదని, పాఠశాలలకు వచ్చే కూరగాయలు, వంట సామాను, బియ్యం ఇవన్నీ కరెక్ట్ గా ఉండాలని, సరిగ్గా వండాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పురుగులు, బొద్దింకలు లేకుండా పుష్టికరమైన భోజనం అందించేలా చూడాలని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని పాఠశాల ప్రిన్సిపాల్ మరియు వంట మనుషులకు చెప్పడం జరిగింది. అనంతరం విద్యార్థులకు పరిశుభ్రంగా ఉండాలని మరియు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. పాఠశాలలో స్టోర్ రూమ్ ను, కూరగాయలు ఉండే గదిని, వండిన భోజనాన్ని, కూరలను చూడడం జరిగింది... విద్యార్థినిలతో కలసి భోజనం చేయడం జరిగింది.విద్యార్థులకు సరిపడా భోజనాన్ని వండాలంటే వంట మనుషులు తక్కువగా ఉన్నారని,వంట వండే వారికి తక్కువ జీతాలు వస్తున్నాయని, సరిగ్గా సమయానికి జీతాలు రావడం లేదని వంట మనుషులు వాపోయారు..సమస్యలు ఏవైనా ఉ ంటే రాష్ట్ర పార్టీ ఇచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని, ఎవరికి భయపడి ఉండవద్దని, సమస్యల కోసం పోరాటం చేయడానికి BRSV ఎంత వరకైనా విద్యార్థులకు అండగా ఉంటుందని అన్నారు.. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నేతలు పులెందర్, యాదగిరి,మన్సూర్,లక్ష్మణ్,కార్తీక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# సిద్దార్థ కళాశాలలో క్యాపింగ్ సెర్మనీ కార్యక్రమం

## విశిష్ట అతిథులుగా స్థానిక ప్రముఖ వైద్యులు రాజేంద్రప్రసాద్, పవన్ కుమార్ రెడ్డి







భద్రాచలం నియోజకవర్గం డిసెంబర్04(వుదయం ప్రతినిధి): భద్రాచలంలో ప్రముఖ వృత్తి విద్యా కళాశాల సిద్దార్థ లో విద్యార్థులు వృత్తి విద్యలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ క్యాపింగ్ సెర్మనీ కార్యక్రమాన్ని కళాశాల యాజమాన్యం నిర్వహించింది.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులు గా స్థానిక ప్రముఖ వైద్యులు సూర్య హాస్పిటల్ డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి,వైద్య అనుభవజ్ఞులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొని మొదటిగా ఫ్లోరెన్స్ నైటింగేల్ పటానికి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్లుమాట్లాడుతూ అతి తక్కువ సమయంలో నైపుణ్యం తో సరైన ఉ పాధి పొందడానికి అవకాశాలు ఉ న్నాయని అదేవిధంగా ఏజెన్సీ లో విద్యార్థులకు కచ్చితమైన నైపుణ్యాలతో ప్రాక్టికల్ లా ప్రముఖ హాస్పిటల్ లో తర్ఫీదు ను అందించి అనతి కాలంలోనే మంచి పేరుగాంచిన కళాశాల గా సిద్దార్థ కు పేరుందని కళాశాలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు క్యాపింగ్ కార్యక్రమంలో క్యాపింగ్ అందజేసి విద్యార్థులతో నర్సింగ్ ప్రతిజ్ఞ లో డాక్టర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాజేంద్రప్రసాద్, పవన్ కుమార్ రెడ్డి ,కలశాల అధ్యాపక బృందం, శెట్టి గోపి తేజ స్వప్న సంహిత విజయలక్ష్మి సురేందర్ లక్ష్మి నవీన్ విద్యార్థి విద్యార్థినిలు పాల్గొన్నారు.

# తాండూరులో ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలు



బెల్లంపల్లి, డిసెంబరు04 (వుదయం ప్రతినిధి)ప్రజా పాలనా ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిన్చారు. బుధవారం తాండుర్ మండల పరిధిలోని మాదారమ్, కొత్తపల్లి, చౌటపల్లి గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి.పి.ఆర్.ఓ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ లపై అవగాహన కల్పించారు. రానున్న రోజులలో మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ఈనెల 19 తేదీ నుండి డిసెంబర్ 7 వరకు.. ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాలుకొనసాగుతాయని కళాజాత టీం లీడర్ లావుడ్య రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాయాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో సారధి కళాకారులుమామిళ్ల లచన్న, గొడిసెలా కృష్ణ, సల్లూరి కృష్ణ,రామాటెంకి రాజా తిరుపతి, వావిలాల నాగలక్ష్మి , కాసిపేట సంతోష్, మాజీ సర్పంచ్ లు, మాజీ వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి వసంత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్‌టిఏ చెక్ పోస్టుపై ఏసీబీ అధికారులు తనిఖీలు




గద్వాల డిసెంబర్04(వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలో ఉన్న ఆర్‌టిఏ చెక్ పోస్టుపై ఏసీబీ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. రవాణాశాఖపై ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ ఏసీబీ దాడులు జరిగినట్లు సమాచారం. మంగళవారం రాత్రి 8:00 నుంచి బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించినట్లు సమాచారం. అంతరాష్ట్ర చెక్ పోస్టుల వద్ద నిత్యం వేలాది వాహనాల నుంచి లంచాలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఏసీబీ అధికారులు రైట్ చేశారు. ఏఎంఐ అధికారులు రమేష్, అమృతవర్షిని, కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి, హోమ్ గార్డ్ గోవిందులను ఏసీబీ అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఏసీబీ అధికారులు దాడులు చేయడంతో చెక్ పోస్టు ప్రాంతం నిర్మానుషంగా మారింది. ఒక్క వాహనం కూడా చెక్ పోస్ట్ దగ్గర నిలవకపోవడంతో ఏం జరిగిందో అన్న పరిస్థితి ఏర్పడింది.

# అయ్యప్పల మాలధారణ

## -మారుమోగిన శరణు ఘోష



రామకృష్ణాపూర్ /డిసెంబర్ 04(వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ పట్టణం లోని శ్రీ కోదండ రామాలయంలో బుధవారం పట్టణానికి చెందిన 23 మంది అయ్యప్ప దీక్షపరులు మాల ధరించారు. రామాలయం గుడి అర్చకులు అంబా ప్రసాద్,శరత్,గురుస్వాములు గడ్డం రమేష్, లంక రామస్వామి, కట్కూరి శ్రీనివాస్,నటరాజ్, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. తదనంతరం స్వాములకు అయ్యప్ప మాలదరణ చేశారు. ఈ సందర్భంగా గురు స్వాములు స్వాములకు అయ్యప్ప మహాలధారణ యొక్క విశిష్టతను వివరించారు. 41 రోజులపాటు కఠిన నియమాలతో అయ్యప్పలు మండల దీక్ష చేపట్టిన అనంతరం ఇరుముడితో శబరిమలై చేరుకొని అయ్యప్ప సన్నిధిలో అభిషేకం చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండల దీక్ష పూర్తవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నె స్వాములు, కత్తి స్వాములు, గంట స్వాములు, పెరు, గురు స్వాములతో పాటు కోదండ రామాలయం కమిటీ సభ్యులు చిలుముల కొమురయ్య, పిల్లి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం వరం

## ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి



రాయపర్తి డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి ): రాష్ట్రం ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని,

పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలోదూసుకుపోతుందని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం తొర్రూరు క్యాంప్ ఆఫీసులో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి ఐదుగురు లబ్ధిదారులకు 500 580 రూపాయలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణ రెడ్డి, కృష్ణమాచార్యులు, పెండ్లి మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, మండల నాయకులు ఉల్లెంగల యాదగిరి, నర్సయ్య , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి సోడుపు శ్రీనివాస్, చిర్ర శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

## కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి




నకిరేకల్ డిసెంబర్ 04(వుదయం ప్రతినిధి ): ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా బుధవారం నాడు నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా కల్యాణ మండపంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సంఘాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మెల్యే వేముల వీరేశం.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరగాంధీ ఒక మహిళా ఈ దేశానికి గొప్ప పరిపాలన అందించింది... కాంగ్రెస్ పార్టీ మహిళా పక్ష పాత పార్టీ అని మహిళలు ఆర్థిక శక్తిని పెంచే ప్రభుత్వం ఈ ప్రభుత్వం తెలిపారు. అదేవిధంగా సోలార్ పవర్ ప్లాంట్ కి 4 ఎకారల భూమి ని ఇస్తాం ప్రజా ప్రభుత్వం వచ్చి ఎడాదే ఐయ్యింది... మరిన్నీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలకు మీరే చెర్మన్ లు గా ఉన్నారు ఈ సృష్టికి మూలం స్త్రీ అమ్మ బాగుంటే అందరం బాగుంటాం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బొల్లా వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, డిపిఎం మోహన్ రెడ్డి, అన్ని మండలాల ఏపీఎంలు సీసీలు ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొన్నారు.

# బడి పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నిజామాబాద్ రూరల్, డిసెంబర్04(వుదయం ప్రతినిధి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత పిట్లం మండలం మద్దెల చెరువులో నిర్వహిస్తున్నటువంటి నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షను బుధవారం పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు సంఖ్య న్యాయక్, గోపి, ఆయా పాఠశాలల సిబ్బంది మంత్రి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఎ. రమేష్ కుమార్






నాగర్ కర్నూల్ డిసెంబర్ 04(వుదయం ప్రతినిధి)జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎ. రమేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం డీఈఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఈఓ ఎ. రమేష్ కుమార్ కు కార్యాలయ ఏసీ రాజశేఖర్ రావు, పర్యవేక్షకులు నాగేందర్, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, సెక్టోరియల్ అధికారులు, పలువురు కార్యాలయ అధికారులు సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాజన్న సిరిసిల్ల జిల్లా డీఈవోగా పనిచేస్తూ ఎ. రమేష్ కుమార్ బదిలీపై నాగర్ కర్నూల్ జిల్లాకు డీఈవోగా వచ్చారు.

# గోశాలకు పశుగ్రాసం అందించి గోసేవలో తరించండి

## పశుగ్రాసం అందించడానికి దాతలు సహకరించాలి



ధర్మపురి,డిసెంబర్ 4 (వుదయం విలేఖరి): ధర్మపురి పట్టణంలోని శ్రీ కాళీ మాత ఆలయ పూజారి సంజీవ్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలకు పశుగ్రాసం అందించి దాతృత్వం చాటాలని ఆలయ పూజారి గోషాల నిర్వాహ కులు సంజీవ్ స్వామి దాతలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళీ మాత ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న గోశాలలో ఆవులు సంరక్షించబడుతున్నాయని, అన్నదాతలు భక్తులు, దాతలు విరివిగా పశుగ్రాసం అందించి గో సేవలో తరించాలని గో సేవ కోటిపాపాల పరిహారం అని అన్నారు. పశుగ్రాసం అందించే దాతలు ధర్మపురి పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీ కాళి మాత ఆలయంలో గాని,9491018927 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని సూచించారు.

## ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పాయం ....



పినపాక నియోజకవర్గం డిసెంబర్04(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుఎన్నికల సమయంలో మండల ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం 108 వాహనాన్ని మంజూరు చేసారు. బుధవారం పినపాక మండల పరిధిలోని జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యం ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. అత్యవసర సమయాల్లో 108 కు ఫోన్ చేసి సేవలను సద్వినియోగం చేసుకొని ప్రాణాలు కాపాడుకోవాలని తెలిపారు. మండలానికి 108 సేవలు అందుబాటులోకి రావడంతో మండల అభివృద్ధిలో మరో ముందడుగు పడిందన్నారు. 24 గంటలు 108 సదుపాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, డాక్టర్ శృతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు,గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి,సాంబ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తాండూరులో ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలు



బెల్లంపల్లి, డిసెంబరు04 (వుదయం ప్రతినిధి )ప్రజా పాలనా ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిన్చారు. బుధవారం తాండుర్ మండల పరిధిలోని మాదారమ్, కొత్తపల్లి, చౌటపల్లి గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి.పి.ఆర్.ఓ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ లపై అవగాహన కల్పించారు. రానున్న రోజులలో మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ఈనెల 19 తేదీ నుండి డిసెంబర్ 7 వరకు.. ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాలుకొనసాగుతాయని కళాజాత టీం లీడర్ లావుడ్య రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాయాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో సారధి కళాకారులుమామిళ్ల లచన్న, గొడిసెలా కృష్ణ, సల్లూరి కృష్ణ,రామాటెంకి రాజా తిరుపతి, వావిలాల నాగలక్ష్మి , కాసిపేట సంతోష్, మాజీ సర్పంచ్ లు, మాజీ వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి వసంత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత మహిళా సంఘాల ద్వారా ఆర్థిక పురోగతి

## -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




సంగారెడ్డి జిల్లా, బొల్లారం డిసెంబర్04(వుదయం ప్రతినిధి): మహిళా స్వయం సహాయక సంఘాలు బలోపేతం చేయడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ వారోత్సవాలలో భాగంగా.. బుధవారం బొల్లారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నాలుగు మహిళా స్వయం సహాక సంఘాలకు మంజూరైన 50 లక్షల రూపాయల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల జీవితాల్లో ఆర్థిక స్వావలంబన సాధించేందుకు స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం నుండి అందిస్తున్నారు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోలన్ రోజా బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మంగ తాయారు, సీనియర్ నాయకులు కౌన్సిలర్ చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఆకస్మిక పర్యటన చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ధర్మసాగర్ డిసెంబర్04(వుదయం ప్రతినిధి): ఈ రోజు జిల్లా కలెక్టర్ ధర్మసాగర్ మండల ఆకస్మిక పర్యటనలో భాగంగా మండల కేంద్రంలో మహిళ శక్తి ప్రోగ్రామ్ లో భాగంగా ఏర్పాటు చేయనున్న మహిళ క్యాంటీన్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగినది. మరియు దేవునూరు గ్రామములోని ఇనుపరాతి గుట్టలలో ఫారెస్ట్ డిపార్ట్ మెంటు, రెవెన్యూ డిపార్ట్ మెంట్, సంయుక్తంగా నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించడం జరిగినది. అదేవిధంగా నారాయణగిరి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీలించి సూచనలు ఇవ్వడం జరిగినది. ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల నందు జరుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల, ఎం ఓఎంబి పనులు పరిశీలించడం జరిగింది ఎంఓఎంబి పనులు వేగవంతం చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆర్డీవో హనుమకొండ , డిఆర్ డిఓ మేన శ్రీను , తహసీల్దార్ ధర్మసాగర్, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంపి ఓ అఫ్జల్ , సర్వేయర్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాల్గొనడం జరిగినది.





# ఎస్సీ వర్గీకరణ కోసం క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేపడతాం

## మాస్ రాష్ట్ర అధ్యక్షులుజన్ను రాములు



వర్ధన్నపేట డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన జన్ను రాములు ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు(మాస్) జన్ను రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మాదిగల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తానని ఏబిసిడి వర్గీకరణ అమలయంత వరకు రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేస్తానని రాష్ట్రంలోని సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా ప్రజాక్షేత్రం వైపు నిలబడతానని అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశం కల్పించినటువంటి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు జక్కి శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరుపట్ల అంజయ్య, జాతీయ బిసి సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య యాదవ్ , తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల మహేష్, ఆటో యూనియన్ అధ్యక్షులు చిటూరి ఏలియా, బిసి నాయకులు భాస్కర్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బొక్కల ప్రభాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైజిటి.దివ్య జీవన సంఘం కమిటీల రాజపేట వాసులకు చోటు.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 4 వుదయం ప్రతినిధి : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శివానంద ఆశ్రమానికి అనుబంధంగా ఉండే దివ్య జీవన సంఘంను ఏర్పాటు చేయడానికి జనరల్ బాడి సమావేశంలో సభ్యులందరూ కలిసి కమిటీ ఏకగ్రీవ ఎన్నుకోగా రాజపేట మండల వాసులకు చోటు కల్పించారు. బుధవారం వారు తెలిపిన వివరాల ప్రకారం దివ్యజీవన సంఘం గౌరవాధ్యక్షులుగా విష్ణు దేవానంద సరస్వతి ని, అధ్యక్షుడుగా బత్తిని కృష్ణ , ఉపాధ్యక్షులుగా ఇప్ప రాజాయ్య, మహేశ్వరం దయాకర్ , ప్రధాన కార్యదర్శి తోట సత్యం , కోశాధికారిగా చెడదీపు సత్యనారాయణ ని, సహాయ కార్యదర్శిగా బూరుగు సంతోష్ రెడ్డి ని, కార్యవర్గ సభ్యులుగా మార్గం సుధాకర్, చుక్కల రాము, కొంగరి పురుషోత్తం, బేతి శ్రీధర్, ఆరెల్ల చంద్రయ్య, కూరెళ్ళ బాలచారి, శ్రీశైలం లను ఏదోగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. వారికి పలువురు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## జాతీయస్థాయి యోగా పోటీలకు బాసర విద్యార్థులు ఎంపిక



బాసర డిసెంబర్ 04 ( వుదయం ప్రతినిధి) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కామారెడ్డి లో మూడు రోజులపాటు జరిగిన 68వ రాష్ట్రస్థాయి యోగ పోటీలలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నుండి మన నిర్మల్ జిల్లా శ్రీ నాగభూషణ విద్యాలయం బాసర విద్యార్థులు డి అవినాష్ & CH అవంతి జాతీయ స్థాయి యోగ పోటీలకి ఎంపికైనట్లు యోగ మాస్టర్ మల్లేష్ తెలిపారు. శ్రీ నాగభూషణ విద్యాలయం ప్రిన్సిపాల్ బాబురావు సార్ వైస్ ప్రిన్సిపాల్ సులోచన మేడం యోగ మాస్టర్ మల్లేష్ విద్యార్థులను సన్మానించడం జరిగింది.


వీరు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి రెండుసార్లు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బాబురావు సార్ తెలిపారు

## రోడ్డు ప్రమాదబాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జారె



అశ్వరావుపేట డిసెంబర్04(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట మండలంఆసుపాక గ్రామానికి చెందినవ్యవసాయ కూలీల ఆటో ఆసుపాక నుంచి అశ్వారావుపేట వైపు వస్తుండగా కుక్క అడ్డురావడంతో తిమ్మాపురం వద్ద అదుపుతప్పి పల్టీ కొట్టగా గాయలైన క్షతగాత్రులను అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణఆసుపత్రికి వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



దమ్మపేట డిసెంబర్04(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండల కేంద్రంలోనిఅయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అనంతరం ఆలయకమిటీ వారు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు అయ్యప్ప గురు స్వామి శ్రీరాముల నరసింహ చారి ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రం కాంగ్రెస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కోదాడ నియోజకవర్గంలో కేంద్ర బృందం పర్యటన



కోదాడ రూరల్ డిసెంబర్ 4(వుదయం) వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను కేంద్ర విపత్తు నిర్వహణ అంచనా నిపుణుల బృందం ఏ ప్రదీప్ కుమార్ నేతృత్వంలో కోదాడ నియోజకవర్గంలోని తొగరాయి, హుజూర్నగర్ నియోజకవర్గంలోని బూరుగడ్డ ,చౌటపల్లి ,మఠంపల్లి ప్రాంతాలలో పరిశీలించారు. హుజూర్నగర్ మండలం లోని బూరుగడ్డ గ్రామంలో నల్లచెరువు , చౌటపల్లిలోని ఊర చెరువు ,మఠంపల్లి లోని మామిళ్ళ చెరువును బృందం పరిశీలించారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ సభ్యులకు వివరించారు. బూరుగడ్డ లోని నల్లచెరువు తెగిపోవడం వలన 1570 ఎకరాలలో పంట నష్టం సంభవించిందని సుమారు 360 ఎకరాలు వరదల వల్ల కొట్టుకుపోయాయని అగ్రికల్చరల్ ఏవో వివరించారు. సెప్టెంబర్ లో వచ్చిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో జరిగిన పంట నష్టం గురించి రోడ్లు ,ఇరిగేషన్ ట్యాంకులు, నీట మునిగిన గృహాల గురించి వరదల వల్ల చనిపోయిన పశువులు ,ప్రాణా నష్టం, ఆస్తి నష్టం గురించి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బృందానికి వివరించారు. జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసిన సభ్యులు సూర్యాపేట జిల్లాలో వరదల వల్ల ప్రజలకు ఎక్కువ నష్టం వాటిల్లిందని రైతులకు అనుబంధ శాఖలైన ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, అగ్రికల్చర్ ,హార్టికల్చర్లలో నష్టం జరిగినట్టు బృందం అంచనా వేశారు. పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని జరిగిన నష్టానికి ఎంత పరిహారం అవసరమో నివేదిస్తామని తెలిపారు. ఈ నిపుణుల బృందంలో పవన్ స్వరూప్ మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్పోర్ట్, శివ చిదంబరం సీనియర్ సైంటిస్ట్, చీఫ్ సైంటిస్ట్ అజయ్ చౌరస్య, చీఫ్ సైంటిస్ట్ కె విజయకుమార్, ఈఎన్సీ ఇరిగేషన్ షేక్ ఇమామ్, పంచాయతీరాజ్ ఎస్ఎం సుభాని,కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, హుజర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు, మున్సిపల్ ల్ ఇరిగేషన్ డి ఈ రామకిషోర్, ఆర్ అండ్ బి డి పవన్, తాసిల్దార్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ స్పైర్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి తాళ్ల జయశ్రీ








శంకరపట్నం డిసెంబర్04(వుదయం ప్రతినిధి): శంకరపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న తాళ్ల జయశ్రీ ఇన్ స్పైర్ లో రాష్ట్రస్థాయికి ఎంపిక అయిందని పాఠశాల ప్రిన్సిపాల్ వి, సరిత తెలిపారు. నవంబర్ 30, డిసెంబర్ 1 ,2, తేదీలలో సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ హైస్కూల్లో నిర్వహించిన 12వ ఇన్ స్పైర్ కు ఎంపికైనట్లు 52వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన జిల్లాస్థాయి నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈమె ఎంపిక కావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వి సరిత మాట్లాడుతూ జిల్లాలోనే తమ స్కూలు ఆటల పోటీలలో రాణించడం గొప్ప విషయమని అన్నారు. ఉపాధ్యాయులు మధుకర్, రాజు, సతీష్, కుమార్, శివశంకర్, వనజ, లు తమ పాఠశాలలో పేరు ప్రఖ్యాతలు భవిష్యత్తులో ఇంకెన్నో తీసుకురావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణతోనే ఉప కులాలకు సమన్యాయం

### కొండాపూర్ లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ నియామకం



ఎండపల్లి, డిసెంబర్03(వుదయం విలేఖరి): ఎస్సీ వర్గీకరణ తోనే మాదిగ ఉప కులాలకు సమన్యాయం జరుగుతుందని తెలంగాణ ప్రభుత్వం తక్షణమే సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎండపల్లి మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్న కుమార స్వామి, జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మోకేనపల్లి సతీష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని కొండాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ ల ఆధ్వర్యంలో నూతనంగా నియమించారు. గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా సుంకే తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి మధు ఉపాధ్యక్షులుగా లింగంపల్లి నవీన్, ఎనగందుల మహేష్, కార్యదర్శులుగా విష్ణు, వేణు అధికార ప్రతినిధులుగా వంశీ, ప్రచార కార్యదర్శిగా వినయ్, రాజేందర్ సంయుక్త కార్యదర్శి లను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ధర్మారం మండల అధ్యక్షుడు సుమన్ సీనియర్ నాయకులు రాజేష్,మంతెన లక్ష్మణ్ గాజుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7వ తేదీన జిల్లాలో మంత్రుల పర్యటన




జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 04(వుదయం ప్రతినిధి)ఈ నెల 7వ తేదీన రాష్ట్ర మంత్రులు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రజాపాలన విజయోత్సవ సభలో పాల్గొననున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేయనున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సభాస్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సభ నిర్వహణకు స్టేజి, ప్రజలు కూర్చోడానికి కుర్చీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. స్టేజి ఏర్పాట్లను ఆర్ అండ్ బీ అధికారులు పర్యవేక్షించి, పూర్తి స్థాయి నివేదిక అందజేయాలని సూచించారు. సభకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సభాప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఆర్వో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హార్ నాయక్, ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులతో పాటు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా నిఘా ఏర్పాట్లు కట్టుదిట్టం చేసిన సీఐ బాబూరావు



గంగారం :డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి ) డిసెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు జరుగుతున్న మావోయిస్టు వారోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్ గారి ఆదేశాల మేరకు సిఐ బాబురావు గంగారం, కొత్తగూడ మండలాల్లో పటిష్టమైన భద్రత మరియు నిఘా ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనిలో భాగంగా ఏజెన్సీలో విస్తృతంగా వాహనాల తనిఖీ, %=ా% మరియు కల్వర్ట్ చెకింగ్ చేయడం జరిగింది. సంఘవిద్రోహులు మరియు వారి కార్యకలాపాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరించినట్లయితే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఏజెన్సీ యువత మంచి ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా, మంచి ఉద్యోగ అవకాశాలను పొంది తమ జీవితాలను బాగుపరచుకోవాలని సూచించారు. దానికి సంబంధించి ఏ రకమైన సహాయ సహకారాలు అందించడానికైన పోలీస్ శాఖ తమకు ఎల్లవేళలా సహకరిస్తుందని చెప్పారు. ప్రస్తుతం యువత డ్రగ్స్, గాంజాయి మరియు గుడుంబా లాంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ జోలికి వెళ్లవద్దని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, వాటి బారిన పడకుండా ఉండాలన్నారు. అలాగే తీర్మాలాగండి స్థానిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, మంచి భోజనం అందించడం ద్వారా మరింత మంది విద్యార్థులను విద్యకు చేరువ చేయాలని, ఏజెన్సీలో అక్షరాస్యత పెంపొందేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఏజెన్సీ యువతలో ఎంతోమంది మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహం లేక మరియు ఆర్థిక వెనుకబాటువల్ల వారు సరైన అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నారని, ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉన్నత అవకాశాలను పొందడానికి పోలీసు వారు ఎల్లవేళలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నారని సిఐ బాబురావు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు తిరుమల గండి గ్రామ యువతకు వాలీబాల్ కిట్ ను పంపిణీ చేయడం జరిగింది.

అనంతరం యువతతో వాలీబాల్ మ్యాచ్ ఆడిన సీఐ, గ్రామస్తులతో ముచ్చటించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు శాంతి భద్రతలకు సంబంధించిన మరియు గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గంగారం ఎస్సై రవికుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీలకుబీ దేవర కార్తీక్ ఎంపిక.



ధర్మసాగర్ డిసెంబర్04(వుదయం ప్రతినిధి): జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ 9వ తరగతి విద్యార్థి , దేవర కార్తీక్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అండర్ 17 విభాగంలో నిర్వహించబడిన సాఫ్ట్బాల్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి ,నిజామాబాదులో డిసెంబర్ 7 నుండి 9 వరకు మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు బి ప్రసన్న తెలియజేశారు . పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ దేవర కార్తీక్ అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిపై ఆ బడా బాబు కన్నేసారా....?

**-యునాని వైద్యశాల స్థలం పై కన్నేసిన బడా.....**

**-ఆ బడా బాబుకు కొందరు పెదబాబులు సపోర్టు......**

పినపాక నియోజకవర్గం డిసెంబర్04(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ప్రధాన రహదారిపై గతంలో యూనాని వైద్యశాలగా కొంతకాలం సేవలందించి తరువాత ఆర్ అండ్ బి అధికారులు నేతృత్వంలో భవనం ఉండేది. గత కొంతకాలం క్రితం ఓ బడా బాబు ఆ స్థలంపై కన్నేసి అక్కడ ఒక రేకుల షెడ్డు వేసి బెల్ట్ షాపుకు అద్దెకిచ్చి అద్దె వసూలు చేసుకుంటూదర్జాగా గడిపేశాడు. అనుకోకుండా దానిపై ఫిర్యాదు వెళ్లడం విని వెంటనే గ్రామపంచాయతీ అధికారులు జెసిబి తో ఆ పాత భవనాన్ని కబ్జా రేకుల షెడ్డు ను కుల కొట్టడం జరిగింది. ఆ తర్వాత హెచ్చరికలు జారీ చేశారు.

కొన్ని రోజులు గడిచిన తర్వాత అకస్మాత్తుగా ఆ ప్రాంతంలో మెట్లు కట్టుకుని స్తంభాలు వేసుకుని మరోసారి నివాస స్థలంగా చేసుకునేందుకు ఆ కబ్జాదారుడు ప్రయత్నాలు చేశాడు. ఈ క్రమంలో సోషల్ మీడియా ద్వారా దానిపై ఆరోపణలు విమర్శలు వచ్చిన నేపథ్యంలో సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు మరోసారి ఆ కబ్జాదారునికి హెచ్చరికలు జారీ చేసి అక్కడున్న స్తంభాలను పీకి వేశారు. కానీ మెట్లు తీయకుండా ఆ ప్రాంతాన్ని కబ్జాదారులు ఆధీనంలో ఉంచుకున్నాడు. ఈ ప్రాంతంలో భూమి విలువ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పలుమార్లు ప్రభుత్వ స్థలంపై



కన్నేసి ఆ స్థలాన్ని ఎలాగైనా తన సొంతం చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్టుగా తెలుస్తుంది. ఏది ఏమైనా అధికారులు మాత్రం ఎటువంటి ఒత్తిడికి లోని కాకుండా ఆ ప్రాంతంలో ఎటువంటి నిర్మాణాలు చేయకుండా హెచ్చరికలు జారీ చేస్తూ చర్యలు చేపడుతున్నారు. అంతేకాకుండా నేషనల్ హైవే ఇరువైపులా కూడా డ్రైనేజీ నిర్మాణం జరగాల్సి ఉంది కానీ ఆ ప్రాంతాలన్నీ కూడా ఆక్రములతో ప్రస్తుతం కొనసాగుతూ ఉన్నాయి కొందరు దుకాణదారులు తమ సామాగ్రిని రోడ్లపై డ్రైనేజీ ఏరియాలో దాటి ఫుట్ పాత్ ఏరియా ల వరకు పెడుతున్నారు. మరికొందరు ఆ ప్రాంతంలో బెల్ట్ షాపులు ఇతర దుకాణ సముదాయంలో ఏర్పాటు చేసుకొని దర్జాగా నేషనల్ హైవే స్థలంలో వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్నారు. అందువల్ల ఆ ప్రాంతంలో ట్రాఫిక్కు ఇబ్బందులు ఎదురై పలుమార్లు ప్రమాదాలు కూడా జరిగాయి అదే మసీదు ఏరియా సమీపంలో ఓ వ్యక్తి కూడా చనిపోయిన దాఖలాలు ఉన్నాయి. ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఈ ఆక్రమణలు అన్నిటిని తొలగించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు సంబంధించి అధికారులు మరియు గ్రామపంచాయతీ అధికారులు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పలువురు కోరుతున్నారు. అలాగే సారపాక సెంటర్ లో కూడా నిత్యం రద్దీ కొనసాగుతూ ఉంటుంది ఆ ప్రాంతంలో ఫుట్పాత్తులు ఆక్రమణ ఎక్కువగా జరుగుతున్నాయి అందువల్ల ఎప్పటికప్పుడు ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి ఇకనైనా ఇటువంటి ఆక్రములన్నిటిని తొలగించి ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని పలువురు వాహనదారులు ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు

# ఏసీబీ వలలో మార్కెటింగ్ ఏవో



నిర్మల్, డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి) నిర్మల్ జిల్లా మార్కెటింగ్ ఏవో గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ ఓ దడువాయి సంఘం వారి నుంచి ఏడువేల రూపాయలు లంచం తీసుకుంటుండగా బుధవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. కుమ్మరి వెంకటేష్ దడ్వాయి లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ఏఓ శ్రీనివాస్ ఈ లైన్ సైన్స్ జారీ చేయాల్సి ఉంటుంది. దీనికోసం శ్రీనివాస్ రూ.10 వేలు లంచం డిమాండ్ చేశారు.కాగా వెంకటేష్ అభ్యర్థన మేరకు లంచం మొత్తాన్ని రూ. 7 వేలకు తగ్గించాడు. రూ.7 వేలు ఇస్తే లైసెన్స్ ఇస్తానని చెప్పడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. బుధవారం మధ్యాహ్నం లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు ఏసీబీ అధికారులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వాడ కాలనీలో ఉంటున్న ఆయన నివాసంలో కూడా సోదాలు నిర్వహిస్తున్నారు. ఇంకా దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేస్తామని వారు పేర్కొన్నారు

# ఏడుపాయల వన దుర్గ మాత ఆలయంలో చండీ హోమం



మెదక్, ( 2024 డిసెంబర్ 04 వుదయం ప్రతినిధి : బుధవారం పాపన్నపేట మండల పరిధిలోని ఏడుపాయల ఆలయంలో అర్చకుల ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమగుండంలో హోమాలను చేసి పూర్ణాహుతితో కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఆలయ ఈవో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫస్ట్ ఇమేజ్ లేకుండా వచ్చిన వార్త ఇవ్వకండి మేడం ఇదే ఇవ్వండి

**ఐఎన్టీయూసీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన సకినాల సమ్మయ్యకు ఘన సన్మానం**

**రుద్రంపూర్ క్లబ్ ఏరియా వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు సకినాల సమ్మయ్యను ఘనంగా సన్మానించారు.**






భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి)ఐ ఎన్ టి యు సి ,సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా ఎంపికైన సకినాల సమ్మయ్యను సింగరేణి ఏరియా రుద్రంపూర్ క్లబ్ ఏరియా వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు సకినాల సమ్మయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ సకినాల సమ్మయ్యకు ఐఎన్టీయూసీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా ఎన్నిక కావడం అందరికీ ఆనందకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ,సప్పిడి రాంబాబు,

మంద సంజీవ్, నామాల లింగమూర్తి, శ్రీనివాస్,దేవరపల్లి సత్యనారాయణ, నక్క ప్రసాద్, ఎరుపల్లి ప్రవీణ్ కుమార్, గడ్డం శ్రీకాంత్, కోల హరీష్, సలిగంటి నవీన్, సకినాల పుష్ప, భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బొక్కల గుట్ట లో కోలం సేవా సంఘం సమావేశం



కాసిపేట డిసెంబర్ 4 (వుదయం విలేకరి) మంచిర్యాల జిల్లా బొక్కల గుట్టలో కోలం సేవా సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 8 వ తేదీ ఆదివారం ఉదయం 10:30 కు సమావేశం ఏర్పాటు కు చేసుకోవడం జరిగిందని ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా కోలం సేవా సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని ఈ సమావేశానికి మంచిర్యాల జిల్లాలోని కోలం సమాజ పెద్దలు గ్రామ పెట్టెల్ లు యువతీ యువకులు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆత్రం మహేష్ సిడం భీం రావ్ టేకం రాజు ఆత్రం మారు సిడం గంగారాం కొడప అనంత్ రావ్ ఆత్రం రాజు తదితరులు పాల్గొన్నారు

# బంగ్లాదేశ్ హిందువుల కోసం కదం తొక్కిన హిందూ ఐక్యవేదిక. కరీంనగర్ లో భారీ ర్యాలీ కలెక్టరేట్ ఎదుట నిరసన.





కరీంనగర్,డిసెంబర్ 4(వుదయం ప్రతినిధి) :బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న నిరంతర దాడులను నిరసిస్తూ కరీంనగర్ హిందూ ఐక్యవేదిక బుధవారం రోజున భారీ నిరసన , ఆందోళన కార్యక్రమం చేపట్టింది. వేలాదిగా తరలివచ్చిన హిందూ జన సమూహంతో కరీంనగర్లోని గోపికృష్ణ ఫంక్షన్ హాల్ నుండి ప్రారంభించిన నిరసన ర్యాలీ పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా బంగ్లాదేశ్ హిందువులను కాపాడండి, రక్షించండని ప్లకార్డులను ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ వద్ద పీఠాధిపతులు, హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులు ఏం పాపం చేశారని దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్యం లేదని, హిందువులకు రక్షణ కల్పించమని అడిగినందుకు ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేశారని, ఆయనకు అండగా నిలిచిన వారిపై దాడులు చేస్తు మారణ హోమం సృష్టిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ లో ఇస్లామిక్ తీవ్రవాదుల దాడులు రోజు,రోజుకీ అధికమయ్యాయన్నారు. హిందువులు, ఇతర మతపరమైన మైనార్టీలపై నిరంతరం దాడులు ,హత్యలు, దోపిడీలు, మహిళలపై అమానవీయ వేధింపులు పెరిగిపోతున్నాయని, ఇది తీవ్రమైన ఆందోళనకరమైన విషయమని, దీన్ని హిందూ ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ హిందువులు స్వీయ రక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో తమ గళాన్ని ఎత్తినప్పుడు , వారి గళాన్ని అణచివేయడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం దుర్మార్గ ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో బంగ్లాదేశ్ లో వరదలొస్తే ఎవరి మతం ఏంటనేది చూడకుండా అన్నం పెట్టిన ఇస్కాన్ పై బంగ్లాదేశ్ నియంత ప్రభుత్వం అణిచివేత ధోరణి అవలంబిస్తుందన్నారు. అందులో భాగంగానే ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేసి ఇబ్బంది పెడుతుందన్నారు. స్వామీజీకి అండగా నిలిచిన వారిపై ఉక్కు పాదం మోపుతుందన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బంగ్లాదేశ్ ఇప్పటికైనా హిందూ మైనార్టీల పైన జరుగుతున్న దాడులను నివారించడానికి అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ హిందువులకు విశ్వ మానవాళి అండగా నిలబడి సంఘీభావాన్ని వ్యక్తపరచడం అత్యవసరమన్నారు. బంగ్లాదేశ్ మైనారిటీ హిందువుల రక్షణ కోసం, అక్కడి ప్రజలకు అండగా నిలవడానికి, నైతిక మద్దతు అందించడానికి హిందూ ఐక్యవేదిక నిరంతర ప్రయత్నం చేస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతికి వినతి పత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా కన్వీనర్ అనుమండ్ల రాజిరెడ్డి, కో కన్వీనర్లు డా . రమణాచారి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, రామ్ కిరణ్, పి .కిషన్, కిరణ్ సింగ్, ఆది శ్రీనివాసరావు, పీఠాధిపతులు శ్రీశ్రీ సనక సనంద స్వామీజీ, పురాణం మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలను సందర్శించి తనిఖీ చేసిన డిఐఈఓ



మెదక్, ( 2024 డిసెంబర్ 04 వుదయం ప్రతినిధి : రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా అధ్యాపకులు కృషి చేయాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి మాధవి అన్నారు. బుధవారం పట్టణంలోని గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థితో మాట్లాడి సబ్జెక్టు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాలలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఐ ఈ ఓ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి పై అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. కళాశాలకు విద్యార్థులందరూ ప్రతిరోజు వచ్చే విధంగా చూడాలని చెప్పారు. కళాశాలకు రాని విద్యార్థుల ఇండ్లలోకి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను కళాశాలకు తీసుకురావాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సబ్జెక్టులో 90 శాతం మార్కులు వచ్చే విధంగా అధ్యాపకులు, విద్యాబోధన అందించాలని తెలిపారు. ఇంటర్ విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు ఇట్టి విషయంలో అధ్యాపకులు ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దన్నారు. కళాశాలలో ఉన్న ప్రొజెక్టర్ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు పలు అంశాలు తెలియజేయాలని సూచించారు. అధ్యాపకులందరూ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. అనంతరం పట్టణంలో ఒకేషనల్ ఎలక్ట్రికల్ విద్యార్థులు నిర్వహిస్తున్న ఆన్ జాబ్ శిక్షణ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ విద్యార్థులు నేర్చుకుంటున్న పలు అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట కళాశాల ప్రిన్సిపాల్ హిమ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ మల్లేశం, ఒకేషనల్ అధ్యాపకులు బాల ప్రకాష్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస చారి, నరసింహులు గౌడ్, జనరల్ కోర్స్ అధ్యాపకులు బాబురావు, బాలగౌడ్, శ్రీశైలం, యాదగిరి, స్వామి, సురేష్ గౌడ్, శ్రీదేవి, మంగ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీని తనిఖీ చేసిన మెదక్ జిల్లా కలెక్టర్



మెదక్, ( 2024 డిసెంబర్ 04 వుదయం ప్రతినిధి : క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బుధవారం చేగుంట మండలంలో కేజీబీవీని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కూరగాయల నాణ్యత, పప్పు దినుసులు, విద్యార్థినిలకు వడ్డించే ఆహారపార్థాలను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులలో విద్యార్థినుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 105 సంక్షేమ, రెసిడెన్షియల్, పాఠశాలలు, వసతిగృహాల్లో, 1000 అంగన్వాడి సెంటర్లు, 921 ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు కలవని వీటన్నిటిని పట్టిష్ట పర్యవేక్షణకు జిల్లాస్థాయిలో అదనపు కలెక్టర్, డివిజనల్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి అన్ని సంక్షేమ పాఠశాలలతో పాటు, అంగన్వాడి సెంటర్స్, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీలు నిర్వహించి ప్రభుత్వం ద్వారా ప్రత్యేక ప్రొఫార్మాలో పాఠశాలలో ఏర్పడిన సమస్యలను పొందుపరిచి ఆ నివేదికల ఆధారంగా లోటుపాట్లను సవరించుకొని విద్యార్థులకు గుణాత్మక విద్య, పరిశుభ్రతతో కూడిన మెనూ అందిస్తున్నామన్నారు. ఆహార పదార్థాలు, కూరగాయలు, పప్పు దినుసులు కాలం చెల్లినవి ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని అలాంటి వస్తువులు వాడటం వల్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో వంట ఉండే విధానంలో , వడ్డించే విధానంలో సమూల మార్పులు కనపడాలని వంట వండిన తర్వాత ఆహార పదార్థాలను టెస్టింగ్ చేసిన తర్వాత విద్యార్థులకు వడ్డించాలని ఇలా జరిగిన పక్షంలో ఆహారంలో ఏమైనా నాణ్యత లోపిస్తే ముందుగానే గుర్తించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చు అన్నారు. జిల్లాలో అన్ని సంక్షేమ పాఠశాలలు ఉన్నత పాఠశాలలు, అంగనవాడి సెంటర్లలో క్షేత్రస్థాయి పర్యటనలు మెనూ విషయంలో విద్యార్థుల ద్వారా సానుకూల స్పందన కనబడుతుందని పరిస్థితులన్నీ చక్కదిద్దుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలతో పాటు నాణ్యమైన మెనూ విషయంలో కూడా ఎటువంటి సమస్యలు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డిఓ జై చంద్రారెడ్డి, చేగుంట తాసిల్దార్ నారాయణ, సంబంధిత కేజీబీవీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారుల అసంబద్ధ నిర్ణయాలను రద్దు చేయాలి

- అదనపు తరగతుల కాలనిర్ణయ పట్టిక హేతుబద్ధంగా లేదు.
- ఉపాధ్యాయుల సెలవులపై ఆంక్షలు తగదు.
- ఆదివారాలు,పండుగ దినాల్లో అదనపు తరగతులు నిర్వహించడం సబబు కాదు.
- పిల్లలను, ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురిచేయరాదు.

తిరుపతి జిల్లా,చంద్రగిరి, యర్రావారిపాలెం, డిసెంబర్ 04 (వుదయం ప్రతినిది):గత ప్రభుత్వ పాలనకు, ఈ ప్రభుత్వ పాలనకు పెద్దగా తేడా లేదనే విధంగా విద్యాశాఖ అధికారులు నిర్ణయాలు ఉంటున్నాయి.విద్యాశాఖ అధికారుల అసంబద్ధ నిర్ణయాలను రద్దు చేయాలంటూ యర్రవారిపాలెం మండల విద్యాశాఖాదికారికి యు టి ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదాశివరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పాఠశాలలో పనివేళలో పెంపు, 10 శాతానికి మించి ఉపాధ్యాయులు సెలవు పెట్టరాదనే ఆంక్షలు, పదవ తరగతి పరీక్షలకు సంసిద్ధత పేరుతో విడుదల చేసిన 100 రోజుల ప్రణాళిక, విద్యార్థుల వివరాలు అపార్ లో నమోదు ఇలా ప్రతి ఒక్క నిర్ణయము అసంబద్ధంగానే ఉ ంటున్నాయి. పై ఉత్తర్వులు పరిశీలించినప్పుడు ఉపాధ్యాయ సంఘ నాయకులతో గాని ఉపాధ్యాయుల అభిప్రాయాన్ని తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. విద్యాశాఖ ఉన్నతాధికారులు ఒంటెత్తు పోకడతోనిర్ణయాలు తీసుకుంటున్నారు. అవి గ్రామీణ ప్రాంతాల్లో ఆచరణకు అసాధ్యంగా ఉన్నాయి.ముఖ్యంగా మండలాల్లో 10 శాతం మించి ఉపాధ్యాయులు సెలవు పెట్టరాదని మండల విద్యాశాఖ అధికారులు అత్యవసర సందర్భాల్లో కూడా సెలవు మంజూరు చేయడం లేదు. అనారోగ్యం బారిన పడిన వారికి సైతం సెలవులు మంజూరు చేయకపోవడంతో ఉపాధ్యాయులు ఆందోళనకు గురి అవుతున్నారు. ఉన్నాయి కదా విద్యార్థుల అపార్ నమోదులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పదో తరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళిక అంటూ ఆదివారాలు, పండుగ దినాలు సైతం పని చేయాలంటూ ఇచ్చిన ఉత్తర్వుల పట్ల ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ అసంబద్ధ నిర్ణయాలు రద్దు చేయాలనే డిమాండుతో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్ ) రాష్ట్రమంతా నిరసన ప్రదర్శనలు చేపట్టాలని నిర్ణయించింది. మా విజ్ఞప్తిని పరిశీలించి విద్యాశాఖ నిర్ణయాలను పునః సమీక్షించాలని, ఒత్తిడి లేని వాతావరణంలో ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకై పాటుపడేలా అధికారుల నిర్ణయాలు ఉండాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో మండల యు టి ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించడానికే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే

## డీఈఓ యాదయ్య



బెల్లంపల్లి, డిసెంబరు04 (వుదయం ప్రతినిధి) దేశ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 3,6,9 తరగతులు చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించడానికి డిసెంబర్ 4న నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (న్యాస్) నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల డీఈఓ యాదయ్య తెలిపారు. బుధవారం జిల్లాలో తాండూర్ మండలం బోయపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన న్యాస్ పరీక్షను డీఈఓ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బోయపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,విద్యాభారతి ప్రైవేట్ పాఠశాల, అచలపూర్ జిల్లా పరిషత్ పాఠశాలు నేషనల్ ఆచివ్ మెంట్ సర్వేకు ఎంపిక అయ్యాయని తెలిపారు. విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల వారీగా ప్రతి పాఠశాలలో ప్రత్యేక బోధన చేయాలన్నారు. వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులు ఆదేశించారు. అనంతరం మద్యనబోజనాన్ని పరిశీలించారు. డీఈఓ వెంట ఎంఈఓ మల్లేశం, ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎంపీడీవో



జన్నారం,డిసెంబర్ 4(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని పలు గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో శశికళ సందర్శించారు. బుధవారం మధ్యాహ్నం జన్నారం మండలంలోని రోటిగూడ,ఇందనపల్లి, తదితర గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలను ఆమె సందర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అన్నీ పోలింగ్ కేంద్రంలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 7 నుంచి సీఎం కప్ పోటీలు : ఎంపీడీవో



మెదక్, ( 2024 డిసెంబర్ 04 వుదయం ప్రతినిధి : రామాయంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... 7,8 డిసెంబర్ గ్రామస్థాయిలో, 10,11,12 తేదిల్లో మండల మున్సిపాలిటీ స్థాయిలో, 16 నుండి 21 డిసెంబర్ వరకు జిల్లా స్థాయిలో నిర్వహించబడతాయి తెలిపారు. పాల్గొనే క్రీడాకారులు 6 డిసెంబర్ ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా రిజిస్టేషన్ చేసుకోవాలని సూచించారు.


# ఘనంగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో సోషల్ వాక్ వేడుకలు.




తిరుపతి, డిసెంబర్ 04 (వుదయం ప్రతినిధి). తిరుపతి తారకరామా నగర్ లోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో గత వారం రోజులపాటు సోషల్ వొక్ సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా వ్యక్తిగత, సామూహిక పోటీలను నిర్వహించారు. శ్రీ చైతన్య విద్యార్థులు ఎందులోనూ తక్కువకాదు అని నిరూపిస్తున్నట్లుగా పోటీపడ్డారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి మాట్లాడుతూ భారతీయులుగా విద్యార్థులకు దేశం పట్ల ఉండవలసిన బాధ్యతలను తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ తులసిరామి ఫౌండేషన్ స్థాపకురాలు శ్రీమతి నారే హేమరాణి గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసి, ఏ విషయంలోనైనా పోటీ తత్వం ఉండాలని చెప్పారు, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, ప్రిన్సిపల్ ఉమాదేవి, ఇంచార్జ్ ప్రవీణ, ఉపాధ్యాయులు రజిత తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే సమగ్ర అభివృద్ధి

షాద్‌నగర్, డిసెంబర్04(వుదయం ప్రతినిధి): షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు పురపాలక కేంద్రంలోని పూలే చౌరస్తా విస్తరణ, అభివృద్ధికి అఖిలపక్షం సహకరించాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పుర పరిధిలోని జేపి దర్గా రహదారి విస్తరణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షిస్తున్న ఇంజనీర్ తో ఎమ్మెల్యే మాట్లాడారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కల్వర్టుల వెడల్పు, ఎత్తు పెంచాలని సూచించారు.

# బిజినెస్




## ఆర్‌బిఐకి చేరని రూ.6,839 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు



రూ.2,000 నోట్లను ఉపసంహరించుకుని ఏడాదిన్నర గడుస్తున్నప్పటికీ ఇంకా రూ.6,839 కోట్ల విలువ చేసే పెద్ద నోట్లు తమ ఖజానకు చేరలేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తెలిపింది. 2023 మే 19న రూ.2000 నోట్ల చలామణిని ఆర్‌బిఐ నిలిపివేసిన విషయం తెలిసిందే.

నవంబర్ ముగింపు నాటికి 98.08 శాతం నోట్లు మాత్రమే ఆర్‌బిఐకి చేరాయి. ఇంకా రూ.6,839 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు రావాల్సి ఉందని పేర్కొంది. గతేడాది అక్టోబర్ వరకు మాత్రమే ఈ నోట్లను బ్యాంకులు స్వీకరించాయి. ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్‌బిఐ కార్యాలయాల్లో మాత్రమే వీటిని తీసుకుంటున్నారు. నల్లధనంకు అవకాశం కల్పిస్తున్నాయని 2016లో మోడీ సర్కార్ పెద్ద నోట్ల పేరుతో రూ.500, రూ.1,000 నోట్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. వాటి స్థానంలో మరింత పెద్ద నోటు రూ.2,000ను తీసుకొచ్చింది.

# దమ్ముకు జిఎస్‌టి పొగ..!



దేశంలో సిగరేట్లు, పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని మరింత తగ్గించడానికి వాటిపై భారీగా పన్నులు మోపాలని జిఎస్‌టి కౌన్సిల్ భావిస్తోంది. పన్నురేట్ల హేతుబద్దీకరణలో భాగంగా ప్రస్తుతం వీటిపై విధిస్తున్న జిఎస్‌టిని 28 శాతం నుంచి 35 శాతానికి పెంచాలని బీహార్ డిప్యూటీ సిఎం సామ్రాట్ చౌదరీ అధ్యక్షతన సమావేశమైన మంత్రుల బృందం నిర్ణయం తీసుకుంది. దీనిపై డిసెంబర్ 21న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో జరగనున్న జిఎస్‌టి కౌన్సిల్ భేటీలో తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అదే విధంగా దుస్తులపై పన్ను రేట్లను సవరించాలని మంత్రుల బృందం ప్రతిపాదించింది. రూ.1500 వరకు రెడీమేడ్ దుస్తులపై 5 శాతం, రూ.1500- 10,000 మధ్య 18 శాతం, రూ.10,000 పైబడిన దుస్తులపై 28 శాతం జిఎస్‌టి విధించాలని భావించారు. కొత్తగా 148 ఉత్పత్తులపై పన్ను విధించాలని ప్రతిపాదించగా.. వీటిపై జిఎస్‌టి కౌన్సిల్‌లో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం జిఎస్‌టి పన్నుల్లో నాలుగు శ్లాబులు ఉండగా.. కొత్తగా 35 శాతం రేటును కూడా చేర్చాలని జిఒఎం సూచించింది. కొత్త శ్లాబులో పొగాకు, సంబంధిత ఉత్పత్తులతోపాటు శీతలపానియాలు చేర్చాలని పేర్కొంది. ప్రస్తుతం 5, 12, 18,28 శాతం రేట్లలో పన్నులు అమల్లో ఉన్నాయి. లగ్జరీ ఉత్పత్తులైన కార్లు, వాషింగ్ మెషిన్లు, పొగాకు ఉత్పత్తులు 28 శాతం శ్లాబులో ఉన్నాయి. సిగరెట్‌లు, పొగాకు, సంబంధిత ఉత్పత్తులు, శీతల పానీయాలపై జిఎస్‌టి పెంచనున్నారనే సంకేతాలు మంగళవారం ఆయా రంగాలకు చెందిన పలు షేర్లు మిశ్రమంగా నమోదయ్యాయి. ఐటిసి షేర్లు ఓ దశలో మూడు శాతం నష్టపోగా.. తుదకు 0.97 శాతం తగ్గుదలతో రూ.472.55 వద్ద ముగిసింది. విఎస్‌టి ఇండిస్ట్రీస్ షేర్ ఉదయం 2.27 శాతం నష్టపోగా.. తుదకు పుంజుకుని 0.71 శాతం లాభంతో రూ.327.85 వద్ద ముగిసింది. వరుణ్ బేవరేజెస్ కంపెనీ షేరు ఇంట్రాడేలో 5.18 శాతం నష్టపోగా.. తుదకు 1.67 శాతం నష్టంతో రూ.621.70 వద్ద ముగిసింది. మరోవైపు వరుసగా మూడో రోజూ దేశీయ స్టాక్ మార్కెట్లు

లాభాల్లో ముగిశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 598 పాయింట్లు లాభపడి 80,846కు చేరింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 181 పాయింట్లు పెరిగి 24,457 వద్ద ముగిసింది.

# అప్పుల్లో జియో, ఎయిర్‌టెల్

## షాకిస్తున్న కస్టమర్లు..



దేశంలోని మూడు అతిపెద్ద ప్రైవేట్ రంగ టెలికాం కంపెనీలైన జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా, ప్రభుత్వ ఆధీనంలోని టెలికాం కంపెనీ బీఎస్ఎన్ఎల్ అప్పుల పరంగా మెరుగైన స్థితిలో ఉంది. ఇది దాని నెట్‌వర్క్, సబ్‌స్క్రైబర్ బేస్‌లో వేగవంతమైన వృద్ధిని కూడా ఎదుర్కొంటోంది. 2022లో బీఎస్ఎన్ఎల్ అప్పు రూ.40,400 కోట్లు అని టెలికాం శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ బుధవారం పార్లమెంట్‌లో తెలిపారు.

ప్రస్తుతం రూ.28,092 కోట్లకు తగ్గింది.

దేశంలోని మూడు అతిపెద్ద ప్రైవేట్ రంగ టెలికాం కంపెనీలైన జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా, ప్రభుత్వ ఆధీనంలోని టెలికాం కంపెనీ బీఎస్ఎన్ఎల్ అప్పుల పరంగా మెరుగైన స్థితిలో ఉంది. ఇది దాని నెట్‌వర్క్, సబ్‌స్క్రైబర్ బేస్‌లో వేగవంతమైన వృద్ధిని కూడా ఎదుర్కొంటోంది. 2022లో బీఎస్ఎన్ఎల్ అప్పు రూ.40,400 కోట్లు అని టెలికాం శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ బుధవారం పార్లమెంట్‌లో తెలిపారు. ప్రస్తుతం రూ.28,092 కోట్లకు తగ్గింది. దేశంలోని నాలుగు అతిపెద్ద టెలికాం కంపెనీలు గత ఆర్థిక సంవత్సరంలో రూ.4,09,905 కోట్ల అప్పులను కలిగి ఉన్నాయి. బీఎస్ఎన్ఎల్ అత్యల్ప మొత్తం రూ.23,297 కోట్లు. అదే సమయంలో వొడాఫోన్ ఐడియా అత్యధికంగా రూ. 2.07 లక్షల కోట్ల రుణాన్ని కలిగి ఉండగా, భారతి ఎయిర్‌టెల్ రూ.1.25 లక్షల కోట్ల అప్పుతో, జియో ఇన్ఫోకామ్ రూ. 52,740 కోట్ల రుణాలతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 2022లో బీఎస్ఎన్ఎల్ అప్పు రూ.40,400 కోట్లు. కంపెనీకి 4 G నెట్‌వర్క్ లేదు. కస్టమర్ల విశ్వాసం కూడా దాదాపు పోయింది. అయితే, వ్యూహాత్మకంగా అదరణ లభిస్తోంది. బీఎస్ఎన్ఎల్ పునరుద్ధరించాలని ప్రభుత్వం ప్రణాళిక వేసింది. ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్‌కు పునరుద్ధరణ ప్యాకేజీని ఇచ్చింది. దాని కింద కంపెనీ రుణాన్ని రూ.28,092 కోట్లకు తగ్గించింది. టెలికాం మార్కెట్లోకి మళ్లీ ప్రవేశించేందుకు ప్రభుత్వం కంపెనీకి రూ.1.64 లక్షల కోట్ల ప్యాకేజీని కూడా ఇచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో 4జీ నెట్‌వర్క్‌ను అందించే బాధ్యతను బీఎస్ఎన్ఎల్‌కు అప్పగించారు. ప్రభుత్వం ప్రకారం.. బీఎస్ఎన్ఎల్ 4జీ, 5జీ సేవల కోసం 89,000 కోట్ల రూపాయల స్పెక్ట్రమ్‌ను కేటాయించింది. బిఎస్ఎన్ఎల్ తన నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తోంది. బీఎస్ఎన్ఎల్ సెప్టెంబర్ 2023 నుండి 4జీ నెట్‌వర్క్‌ను ప్రారంభించింది. అలాగే ఈ సంవత్సరం అక్టోబర్ నాటికి, కంపెనీ 50,000 కంటే ఎక్కువ ప్రదేశాలలో 4జీ టవర్‌లను ఇన్‌స్టాల్ చేసింది. వీటిలో 42 వేలకు పైగా పనులు ప్రారంభమయ్యాయి. అదనంగా అన్ని 4 G టవర్‌లు అధునాతన సాంకేతికతలపై ఆధారపడి ఉంటాయి. వీటిని 5జీకి మార్చడానికి నామమాత్రపు ఖర్చు అవుతుంది.



# చైనా పవర్ బ్యాంక్ కంపెనీలపై నిషేధం


నాణ్యత లేని పవర్ బ్యాంక్‌లను విక్రయిస్తున్న రెండు చైనా కంపెనీలపై భారత్ నిషేధం విధించింది. లిథియం బ్యాటరీలను దిగుమతి చేసుకుంటున్న ప్రధాన కంపెనీలపై చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. గ్వాంగ్‌డాంగ్ క్వాసన్ న్యూ ఎనర్జీ టెక్నాలజీ, గన్‌జౌ నావెల్ బ్యాటరీ టెక్నాలజీ లైసెన్స్‌లను రద్దు చేయగా.. గన్‌జౌ టావోయువాన్ న్యూ ఎనర్జీపై విచారణ జరుపుతుంది. చాలా పవర్ బ్యాంక్‌ల కంపెనీలు ప్రకటించిన సామర్థ్యానికి అనుగుణంగా లేవని గుర్తించారు. తొలుత ఆయా కంపెనీలు బిఐఎస్ ఆమోదం కోసం పరిమిత సంఖ్యలో నిబంధనల మేరకు పవర్ బ్యాంకులను తయారు చేసి పంపాయని సమాచారం.

# బీఎస్ఎన్ఎల్ చీపెస్ట్ రీఛార్జ్ ప్లాన్లు.. రూ.100 కంటే తక్కువ




జియో, ఎయిర్ టెల్ ఇటీవల రీఛార్జ్ ధరలను పెంచిన విషయం తెలిసిందే. ప్రభుత్వ టెలికాం బీఎస్ఎన్ఎల్ తమ వినియోగదారులను ఆకర్షించుకోవడానికి అత్యల్ప ధరలకు రీఛార్జ్ ప్లాన్‌లను అందిస్తోంది. ఇందులో రూ. 100లోపు అనేక గొప్ప ప్లాన్‌లు ఉన్నాయి. అవేంటో ఒకసారి చూద్దాం.రూ.97 ప్లాన్‌మొదటి ప్లాన్ చూస్తే.. ఈ ప్లాన్‌లో 15 రోజుల చెల్లుబాటుతో వినియోగదారులకు ప్రతిరోజూ 2%+దీ% డేటాను అందిస్తోంది. కాగా, ఇందులో మొత్తం 30 GB డేటా లభిస్తుంది. అంతేకాకుండా.. అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత కాలింగ్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. డేటా పరిమితి అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 40%ఖఎజూం%కి తగ్గుతుంది.రూ.98 ప్లాన్‌రెండవ ప్లాన్ చూస్తే.. దీని ధర రూ. 98 గా ఉంది. ఈ ప్లాన్ 18 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ప్రతిరోజూ 2%+దీ% డేటాను పొందొచ్చు. ఇందులో మొత్తం 36 GB డేటా వస్తుంది. డేటా పరిమితిని చేరుకున్న తర్వాత వేగం 40 Kbps వద్ద ఉంటుంది.రూ.94 ప్లాన్‌ఇది కేవలం 94 రూపాయలకు 30 రోజుల చెల్లుబాటును అందిస్తోంది. ఈ రీఛార్జ్ ప్లాన్‌లో డేటా కొరత ఉండదు. ఎందుకంటే కంపెనీ ప్రతిరోజూ 3 GB డేటాను ఇస్తోంది. మొత్తం 90%+దీ% డేటాను పొందుతారు.

# బంగారం ధర మళ్లీ పెరిగింది..



దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. తగ్గినట్టే తగ్గిన బంగారం ధర మళ్లీ పైపైకి ఎగబాకుతోంది. దేశంలోని వివిధ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా.. తగ్గిందనుకున్న బంగారం ధర.. మళ్లీ భారీగా పెరగడం మొదలుపెట్టింది. నిన్నటితో పోలిస్తే దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 430 మేరకు పెరగగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 400 మేరకు ఎగబాకింది. మరి దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా.. ఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 77,940కు చేరుకుంది. అలాగే 22 క్యారెట్ల బంగారం ధర రూ. 71,460గా ఉంది. ఇక హైదరాబాద్‌తో పాటు కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, ముంబై, కేరళలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,310గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 77,790గా కొనసాగుతోంది. బంగారం ధరలు తగ్గినట్టే తగ్గి.. మళ్లీ పెరుగుతుంటే..

వెండి ధరలు మాత్రం తగ్గుముఖం పట్టాయి. గడిచిన రెండు రోజుల్లో సుమారు రూ. 600 మేరకు తగ్గాయి వెండి ధరలు. నిన్న స్థిరంగా కొనసాగిన వెండి ధర.. ఇవాళ రూ. 100 మేరకు తగ్గింది. ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, ముంబైలో కిలో వెండి రూ. 90,900గా ఉంది. అలాగే హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో కిలో వెండి రూ. 99,400 కాగా, కేరళ, చెన్నైలో కూడా కిలో వెండి రూ. 99,400గా కొనసాగుతోంది. కాగా, ఈ ధరలు బుధవారం ఉదయం ఆరు గంటలకు నమోదైనవిగా గమనించగలరు.

# ఇక ఏటీఎంల నుంచి పీఎఫ్ డబ్బు విత్‌డ్రా




ఉద్యోగులు పదవీ విరమణ తర్వాత నిరంతర ఆదాయం కోసం వారి ఉపాధితో పాటు ఈపీఎఫ్‌వోలో పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. ఈపీఎఫ్‌వోలో పెట్టుబడి పెట్టిన మొత్తంలో కొంత భాగాన్ని పదవీ విరమణ తర్వాత పెన్షన్‌గా అందుకుంటారు. ఇప్పుడు ఈపీఎఫ్ఓ నియమాలు మారవచ్చు. ఈ మార్పు తర్వాత పెట్టుబడిదారులు చాలా ప్రయోజనం పొందుతారు. ఈపీఎఫ్‌వో 3.0ని తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది.

ఇది అమలులోకి వచ్చిన తర్వాత ఈపీఎఫ్‌వో నియమాలలో చాలా మార్పులు ఉంటాయి. ఈ మార్పుల తర్వాత పెట్టుబడిదారులు ప్రావిడెంట్ ఫండ్స్ నుండి ఉపసంహరించుకోవడం, పెట్టుబడి పెట్టడంలో మరింత సులభతరం కావచ్చు. ప్రస్తుతం ఉద్యోగులు తమ జీతంలో 12 శాతాన్ని మాత్రమే ఈపీఎఫ్‌కు చేరుతుంది. మీడియా నివేదికల ప్రకారం.. ఈపీఎఫ్‌వో 3.0 ప్రాజెక్ట్ అమలు చేస్తే ఉద్యోగులు తమ సహకారం వాటాను కూడా పెంచుకోవచ్చు. అంటే అతను 12 శాతం కంటే ఎక్కువ పెట్టుబడి పెంచుకోవచ్చు.


## బంపర్ ఆఫర్.. కేవలం రూ.10000 కే 5 G ఫోన్స్

ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ ముగించుకొని బిగ్ బచాట్ డేస్ సేల్‌తో మరోసారి తిరిగి వచ్చింది. ఈ సేల్ లో స్మార్ట్‌ఫోన్‌ల నుండి గాడ్జెట్‌లు, గృహోపకరణాల వరకు ప్రతిదానిపై బంపర్ డిస్కౌంట్లను అందిస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త ఫోన్ కొనడానికి ఇదే సరైన సమయం అని చెప్పవచ్చు. ఇక మీ బడ్జెట్ రూ. 10,000 లేదా అంతకంటే తక్కువ ఉంటే, బెస్ట్ 5%+% ఫోన్ కోసం చూస్తున్నట్లయితే.. కొనడానికి ఇదే మంచి సమయం అని చెప్పవచ్చు. అయితే, ఈరోజు సేల్‌లో అందుబాటులో ఉన్న బెస్ట్ 5%+% ఫోన్‌ల గురించి తెలుసుకుందాం.

ఇన్ఫినిక్స్ హాట్ 50 5జి

ఈ డీల్ జాబితాలో మొదటి ఫోన్ గురించి మాట్లాడుతే.. Infinix Hಠ 50 5+% ఉంది. అయితే, ఈ ఫోన్ లాంచ్ ధర మాత్రం రూ.12,999 ఉండే. దీని ధర ఫ్లిప్ కార్డ్ లో రూ. 9,999 గా ఉంది. దీని ప్రకారం.. ఫోన్‌పై 23% వరకు తగ్గింపు లభిస్తుంది. అంతేకాకుండా.. యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డ్ ద్వారా ఫోన్‌పై రూ.1,000 తగ్గింపు కూడా లభిస్తుంది. ఇక ఈ ఫోన్ ఫీచర్ల గురుంచి మాట్లాడుతే.. ఫోన్‌లో 4 GB RAM , 6.7 అంగుళాల %ఎణ% ం డిస్‌ప్లే ఉంది. అద్భుతమైన ఫోటల కోసం కెమెరా 48%పీ% ం డెప్త్ సెన్సార్‌తో 8%పీ% ఫ్రంట్ కెమెరా ఉంది, బ్యాటరీ గురుంచి మాట్లాడితే 5000 %పొష్ట్ర% బ్యాటరీ కలిగి ఉంది. డైమెన్సిటీ 6300 ప్రాసెసర్ తో అమర్చారు.

# జాతీయం – అంతర్జాతీయం



## నూతన క్రిమినల్ చట్టాలకు బలమైన ముందడుగు

చంఢగీఢ్: తమ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన క్రిమినల్ చట్టాలు వలసవాద యుగం నాటి చట్టాల ముగింపునకు బలమైన ముందడుగు అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. వలసవాద యుగం చట్టాలన్ని దురదృష్టవశాత్తూ 'శిక్షాస్పద మనస్తత్వం' చుట్టూ తిరుగుతూనే ఉన్నాయని విమర్శించారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అభినియ అనే మూడు నూతన క్రిమినల్ చట్టాలను అమల్లోకి తీసుకొచ్చినందుకు గుర్తుగా 'సెక్యూర్ సొసైటీ, డెవలెప్డ్ ఇండియా- ఫ్రం పనిష్మెంట్ టూ జస్టిస్' అనే కార్యక్రమాన్ని చంఢగీఢ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ మట్లాడుతూ బ్రిటీష్ వారు తీసుకొచ్చిన భారతీయ శిక్షాస్మృతి, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ మొదలైన చట్టాలన్నీ కూడా భారతీయుల్ని శిక్షించడానికి, బానిసలుగా ఉంచడానికి ఉద్దేశించినవే అని విమర్శించారు. విచారకరంగా వాటిని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా అమలు చేశామని అన్నారు. ఈ ఏడాది జూలై 1 నుంచి పైన తెలిపిన మూడు కొత్త చట్టాలు తీసుకొచ్చామని తెలిపారు.

## కాంగోలో అంతుచిక్కని వ్యాధితో 143మంది మృతి!

కాంగో: కాంగోలో అంతుచిక్కని వ్యాధితో 143మంది మృతి చెందినట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెలువడుతున్నాయి. నైరుతి కాంగోలో రెండు వారాల్లో డజన్ల కొద్దీ ప్రజల మృతికి కారణమైన ఫ్లూ లాంటి వ్యాధిని పరిశీలిస్తున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. క్వాంగో ప్రావిన్స్‌లోని పాంజీ హెల్త్ జోన్‌లో నవంబర్ 10- నవంబర్ 25 మధ్య ఈ మరణాలు నమోదయ్యాయి. జ్వరం, తలనొప్పి, దగ్గు మరియు రక్తహీనత వంటి లక్షణాలు ఉన్నాయని ప్రాంతీయ ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా వారాంతంలో విలేకరులతో అన్నారు. 67-143 మంది మధ్య మరణించారని డిప్యూటీ ప్రావిన్షియల్ గవర్నర్, రెమీ సాకి మంగళవారం అసోసియేటెడ్ ప్రెస్ కు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎపిడెమియోలాజికల్ నిపుణుల బృందం నమూనాలను తీసుకొని సమస్యను గుర్తించాలని భావిస్తున్నారని ఆయన తెలిపారు. ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కోవటానికి వైద్య సామాగ్రిని పంపాలని ఆయన జాతీయ,అంతర్జాతీయ భాగస్వాములకు పిలుపునిచ్చారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం,

కాంగో ఇప్పటికే ఎం-పాక్స్ మహమ్మారితో బాధపడుతోంది. సెంట్రల్ ఆఫ్రికన్ దేశంలో 47,000 కంటే ఎక్కువ అనుమానిత కేసులు, 1,000 మందికి పైగా అనుమానాస్పద మరణాలు సంభవించాయి. గుర్తించబడని వ్యాధి గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థకు తెలుసునని, నమూనాలను సేకరించడానికి సంస్థ యొక్క ఒక బృందం క్షేత్రస్థాయిలో స్థానిక ఆరోగ్య సిబ్బందితో కలిసి పనిచేస్తుందని మీడియాతో సంస్థ ఉద్యోగి తెలిపినట్లు ఆంగ్ల మీడియా పేర్కొంది.

## యూన్ రాజీనామా చేయాల్సిందే




సియోల్ : దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యాల్‌ను తక్షణమే రాజీనామా చేయాలని లేదా అభిశంసన ఎదుర్కోవాల్సిందేనని ప్రధాన ప్రతిపక్షం బుధవారం హెచ్చరించింది. ప్రతిపక్షం ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ దేశంలో అత్యవసర సైనిక పాలన విధిస్తున్నట్లు దక్షిణ కొరియా అధ్యక్షుడు టెలివిజన్‌లో ప్రజలనుద్దేశించి ప్రకటించిన సంగతి తెలిసిందే. యూన్‌ను తక్షణమే వైదొలగాలని, లేకుంటే ఆయనకు వ్యతిరేకంగా అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టనున్నట్లు 300 సీట్ల పార్లమెంట్‌లో మెజారిటీ వాటాను కలిగి ఉన్న లిబరల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ కొరియా (డిపికె) ప్రకటించింది. ''సైనిక పాలన విధిస్తున్నట్లు యూన్ ప్రకటన స్పష్టమైన రాజ్యాంగ ఉల్లంఘన. ఇది ఏ అవసరాలకు కట్టుబడి లేదు'' అని డెమొక్రటిక్ పార్టీ ఆ ప్రకటనలో పేర్కొంది. ఆయన ప్రకటన రాజ్యాంగాన్ని తీవ్రంగా ఉల్లంఘించిందని, వాస్తవానికి అది చెల్లదని పేర్కొంది. ఇది తిరుగుబాటు తీవ్రమైన చర్య అని, అభిశంసనకు తగిన ఆధారాలను అందించింది అని తెలిపింది. యూన్‌ను అభిశంసించాలంటే పార్లమెంటులో మూడింట రెండొంతుల మంది లేదా 300 మంది సభ్యులలో 200 మంది మద్దతు అవసరం. డెమొక్రటిక్ పార్టీ మరియు ఇతర చిన్న ప్రతిపక్ష పార్టీలకు కలిపి 192 సీట్లు ఉన్నాయి. అయితే యూన్ సైనిక పాలన తీర్మానాన్ని తిరస్కరిస్తూ పీపుల్స్ పవర్ పార్టీ (పిపిపి)కి చెందిన పది మంది ఓటు వేసినట్లు నేషనల్ అసెంబ్లీ అధికారులు ప్రకటించారు. ఈ పది మంది అభిశంసనకు అనుకూలంగా ఓటు వేస్తే.. యూన్ పదవీచ్యుతుడయ్యే అవకాశం ఉంది. యూన్ అభిశంసను గురైతే .

. రాజ్యాంగ న్యాయమస్థానం తీర్పు ఇచ్చే వరకు ఆయన రాజ్యాంగ అధికారాలు నిలిపివేయబడతాయి. దేశంలో నెం.2 స్థానంలో ఉన్న ప్రధాని హాన్ డక్ సూ అధ్యక్ష బాధ్యతలను చేపట్టాల్సి వుంది.

## తగ్గుముఖం పట్టిన వర్షాలు



చెన్నై: ఫెంగల్ తుపాను కారణంగా గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు మంగళవారానికి తగ్గుముఖం పట్టాయి. బుధవారానికి అల్పపీడనం మరింత బలహీనపడనుందని వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం రాత్రి నుంచి పశ్చిమ దిశగా ప్రయాణించిన అల్పపీడనం ప్రభావంతో నీలగిరి, కృష్ణగిరి, తిరుప్పూర్, ఈరోడ్, తేని, మదురై జిల్లాల్లో మంగళవారం ఒక మోస్తారు వర్షాలు కురిసాయి. దీంతో సేలం-కోయంబత్తూరు జాతీయ రహదారిపై వర్షపు నీరు నిలిచి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించింది. కాగా, ఫెంగల్ తుపాను కారణంగా నష్టపోయిన విల్లుపురం, కడలూరు, కళ్లకురిచి జిల్లాలోని ఒక్కొక్క కుటుంబానికి రూ. 2 వేలు చొప్పున పరిహారం అందచేస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మంగళవారం ప్రకటించారు. అలాగే, బాధిత ప్రాంతాల్లో రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. ముమ్మరంగా సహాయక చర్యలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫెంగల్ తుపాను కారణంగా దెబ్బతిన్న తమిళనాడులో సహాయక కార్యక్రమాలు చేపట్టేందుకు రూ. 2 వేల కోట్లు కేటాయిం చాలని ప్రధాని మోడీని ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు. ఈ మేరకు లేఖ రాసారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి నుంచి ఈ సహాయం అందించాలని కోరారు. ఫెంగల్ కారణంగా రాష్ట్రంలో 12 మరది మరణించారని, 2.11 లక్షల హెక్టార్ల వ్యవసాయ భూములు ముంపునకు గురయ్యాయని తెలిపారు. దాదాపు 300 ఇళ్లు పూర్తిగా ధ్వంస మయ్యాయి, 963 పశువులు చనిపోయాయని తెలిపారు. అలాగే, సుమారు 9,500 కి.మీ మేర రోడ్లు, 1,847 కల్వర్టులు, 417 చెరువులు దెబ్బతిన్నాయని చెప్పారు. 1,649 కి.మీ విద్యుత్ సరఫరా లైన్లు దెబ్బతిన్నాయి, 997 ట్రాన్స్‌ఫార్మర్లు నిరుప యోగంగా మారయని తెలిపారు. 4,200 అంగన్‌వాడీ కేంద్రాలు, 205 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 5,936 పాఠశాల భవనాలు, 381 కమ్యూనిటీ హాళ్లు, 623 నీటి సరఫరా పథకాలు దెబ్బతిన్నాయని లేఖలో తెలిపారు.

## నీటికీ రెగ్యులేటరీ కమిషన్

రాష్ట్ర ప్రజల నెత్తిన ప్రపంచ బ్యాంకు ఆదేశిత పెనుభారం నీటి రెగ్యులేటరీ కమిషన్ రూపంలో పడనుంది. ఇప్పటికే విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్‌తో ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రజలపై ఇది మరో భారంగా మారనుంది. ప్రపంచ బ్యాంకు ఆదేశిత విధానాలను అనుసరిస్తున్న దేశాల్లో ప్రధానంగా నీరు, విద్యుత్‌ను వ్యాపార సరుకుగా మారుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోనూ వేగంగా దీన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగానే వాటర్ పాలసీని తీసుకొచ్చి దాని అమలు కోసం రెగ్యులేటరీ కమిషన్‌ను ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా ఇక నుండి నీటి నిర్వహణను పర్యవేక్షించడం నియంత్రించడం వంటి పనులు చేపట్టనున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న వినియోగపద్ధతులను క్రమబద్ధీకరించేందుకు రెగ్యులేటరీ కమిషన్ అవసరం ఉందని పేర్కొన్నారు. నీటి వినియోగానికి సంబంధించిన అంశాలన్నిటినీ రెగ్యులేటరీ కమిషన్ పర్యవేక్షించే అవకాశం ఉందని, ప్రస్తుత పాలసీలో అంత లోతైన అంశాలు ప్రస్తావించకపోయినా రెగ్యులేటరీ కమిషన్ ఉద్దేశం అదేనని, ఇక నుండి నీటి వినియోగానికి పూర్తి స్థాయిలో డబ్బు వసూలు చేసే అవకాశం ఉందని ఓ ఉన్నతాధికారి తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న సమయంలో ప్రపంచ బ్యాంకు సంస్కరణల్లో భాగంగా నీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేసి సాగునీటి మీటర్లు పెట్టి నీటిని లెక్కించాలనే ప్రయత్నం జరిగింది. దీనిపై అప్పట్లో పెద్దయెత్తున వ్యతిరేకత రావడంతో వెనక్కి తగ్గారు. ఇప్పుడు ఏకంగా రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధపడింది. అదే గనుక జరిగితే రాష్ట్ర ప్రజలపై ఊహించని రీతిలో భారాలు పడవచ్చు.



## బందీలను విడిచిపెట్టండి లేకుంటే నరకం చూపిస్తా

న్యూయార్క్ : హమాస్ చెరలో వున్న ఇజ్రాయిల్ బందీలను తక్షణమే విడుదల చేయాలని, లేకుంటే నరకం చూపిస్తానని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ బెదిరించారు. . తాను ప్రమాణ స్వీకారం చేయడానికి ముందే వారిని విడుదల చేయాలని ట్రంప్ హుకుం జారీ చేశారు. ఈ మేరకు ఆయన ట్రూత్‌లో పోస్టు పెట్టారు. ఇజ్రాయిలీలను బందీలుగా చేయడానికి ఎవరైతే బాధ్యులో వారు కచ్చితంగా మిగిలిన వారికన్నా దెబ్బ తింటారన్నారు. ఈ బెదిరింపులు చూస్తుంటే గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమానికి అమెరికా మరింత ఆజ్యం పోసేలా ఉందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. నేరుగా అమెరికా సైన్యం రంగంలోకి దిగుతుందా అన్న అనుమానాలకు ట్రంప్ వ్యాఖ్యలు ఆస్కారమిస్తున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలను ఇజ్రాయో అధ్యక్షుడు ఇజాక్ హెర్జోగ్ స్వాగతించారు.. అమెరికా, ఇజ్రాయిల్‌ల్లో ద్వంద్వ పౌరసత్వం కలిగిన ఒమర్ న్యూట్రా మృతి చెందాడని ఇజ్రాయిల్ ప్రభుత్వం ధ్రువీకరించిన గంటల వ్యవధిలోనే ట్రంప్ ఈవిధమైన బెదిరింపులకు దిగారు.

ఒమర్ న్యూట్రా మృతదేహం ఇంకా హమాస్ అదుపులోనే వుందని భావిస్తున్నారు. తమ విడుదల కోసం ట్రంప్ కృషి చేయాలని అంతకు కొన్ని రోజుల ముందే హమాస్ చెరలో వున్న మరో బందీ ఎడాన్ అలెగ్జాండర్ విజ్ఞప్తి చేశారు.

## పక్కా ప్లాన్ ప్రకారమే సంభాల్ హింస



న్యూఢిల్లీ: పక్కా ప్లాన్ ప్రకారం సంభాల్‌లో హింసకు పాల్పడినట్టు సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. మతసామరస్యాన్ని దెబ్బ తీసే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. లోక్‌సభలో జీరో అవర్‌లో సంభాల్‌లో జరిగిన హింసపై ఆయన మాట్లాడారు. మసీదు సర్వే ద్వారా.. గంగా-జమునా తెహజీబ్‌ను దెబ్బతీస్తున్నట్టు ఆయన ఆరోపించారు. ఎక్కడపడితే అక్కడ తవ్వాలనుకునేవాళ్లు.. ఒక రోజు ఈ దేశ సోదరభావాన్ని కోల్పోతారని అఖిలేశ్ హెచ్చరించారు. యూపీ, కేంద్రంలోని బీజేపీ సర్కార్లను ఉద్దేశిస్తూ ఆయన పరోక్ష వ్యాఖ్యలు చేశారు. సంభాల్ హింసలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్టు అఖిలేశ్ ఆరోపణ చేయడంతో సభలో రగడ మొదలైంది. అఖిలేశ్‌కు అండగా పలు ప్రతిపక్ష ఎంపీలు నిలిచారు. అయితే మళ్లీ సభ ఆర్డర్‌లోకి వచ్చిన తరువాత అఖిలేశ్ యాదవ్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ ప్రభుత్వం రాజ్యాంగాన్ని విశ్వసించదని, రాజ్యాంగంపై నమ్మకం లేదని విమర్శిం చారు. యూపీలో నవంబర్ 13న జరగాల్సిన ఉప ఎన్నికలను వాయిదా వేశారని ఆరోపించారు. నవంబర్ 19న మసీదులో సర్వే చేయించి, 20న ఎన్నికలు నిర్వహించినట్టు ఆయన చెప్పారు. నవంబర్ 24న మరోసారి సర్వే చేపట్టారని, ఆ ప్రదేశానికి చేరుకున్న ప్రజలపై సర్కిల్ ఆఫీసర్ లాఠిచార్జీ చేశాడని, ఆ తరువాత పోలీసులు ఫైరింగ్ జరిపినట్టు అఖిలేశ్ తెలిపారు. డజన్ల సంఖ్యలో జనం గాయపడ్డారని, దాంట్లో ఐదుగురు మృతిచెందారని, పోలీసులపై మర్డర్ కేసు నమోదు చేయాలని అఖిలేశ్ డిమాండ్ చేశారు. సంభాల్ అల్లర్లు ముందస్తు ప్రణాళికతో జరిగిన కుట్ర అని ఆయన అన్నారు. సంభాల్ జిల్లాలో బీజేపీ సామరస్యానికి విఘాతం కలిగిస్తోందని ఆరోపించారు. రాజ్యసభలో కూడా ఎస్‌పీ ఎంపీ రాం గోపాల్ యాదవ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ ఘటనను లేవనెత్తారు. దేశంలో అశాంతిని సృష్టించడానికి ప్రణాళికాబద్ధమైన కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ''సంభాల్ సమస్య ప్రతిరోజూ లేవనెత్తబడుతోంది. ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. ఇది ముందస్తుగా ప్లాన్ చేసిన కుట్ర కాకపోతే, బుదౌన్, అజ్మీర్ షరీఫ్, జనుపూర్‌లలో అదే జరిగింది. దేశం మొత్తం నిప్పంటించే కుట్ర జరుగుతోంది'' అని ఆయన అన్నారు. 500 ఏండ్ల నాటి సంభాల్ మసీదు వద్ద సర్వే చేశారని అన్నారు.

## చైనా సెమీ కండక్టర్ పరిశ్రమపై అమెరికా ఆంక్షలు

వాషింగ్టన్ : చైనా సెమీ కండక్టర్ పరిశ్రమను లక్ష్యంగా చేసుకుంటూ అమెరికా కొత్త ఆంక్షలు విధించింది. చిప్‌లను తయారుచేసే నారా టెక్నాలజీ గ్రూప్‌తో సహా 140 కంపెనీలకు ఎగుమతులను నిలిపివేసింది. చిప్ సామాగ్రి, సాఫ్ట్‌వేర్ తదితరాలపై ఆంక్షలతో పాటూ పలు చర్యలు కూడా తీసుకుంది. ఆ పరిశ్రమను అణచివేసే లక్ష్యంతో ఇలా అమెరికా పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడమనేది గత మూడేళ్లలో ఇది మూడోసారి. అడ్వాన్స్‌డ్ నోడ్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్‌లను తయారుచేసేందుకు అవసరమయ్యే సెమీ కండక్టర్ తయారీ పరికరాలపై కొత్త నియంత్రణలు తీసుకువచ్చారు. ఈ సర్క్యూట్‌లను తయారుచేసే లేదా అభివృద్ధిపరిచే సాఫ్ట్‌వేర్ సాధనాలపై కూడా కొత్త నియంత్రణలు విధించారు. సెమీ కండక్టర్ ఫ్యాబ్రికేషన్ ప్లాంట్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలతో సహా మొత్తంగా 140 కంపెనీలు అమెరికా వాణిజ్య శాఖ జాబితాలో వున్నాయి. ఇవన్నీ కూడా చైనా అధునాతన చిప్ లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు బీజింగ్ తరపున పనిచేస్తాయి. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో అమెరికా, జపాన్, డచ్ తయారీ సంస్థలు రూపొందించే చిప్ తయారీ పరికరాలు చైనాలోని చిప్ ప్లాంట్‌లకు ఎగుమతవకుండా దెబ్బ తీసేందుకు అమెరికా అధికారాలను విస్తరిస్తూ కొత్త నిబంధనలు తీసుకువచ్చారు. ఇజ్రాయిల్, మలేసియా, సింగపూర్, దక్షిణ కొరియా, తైవాన్‌ల్లో తయారయ్యే పరికరాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. జపాన్, నెదర్లాండ్స్‌ల్లో మినహాయింపు వుంటుంది. విస్తరించిన విదేశీ ప్రత్యక్ష ఉత్పత్తి నిబంధన 16 కంపెనీలకు వర్తించబడుతుంది. ఇవన్నీ కూడా చైనా చిప్ తయారీ కార్యకలాపాలకు అత్యంత కీలకమైనవి.

## నెతన్యాహు వస్తే అరెస్టు చేస్తాం



వెల్లింగ్టన్ : ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు తమ దేశంలోకి ప్రవేశిస్తే వెంటనే అరెస్టు చేస్తామని న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ ప్రకటించారు. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుకు తాము మద్దతిస్తామని ఆయన సోమవారం ఒక పత్రికా సమావేశంలో తెలిపారు. అంతర్జాతీయ న్యాయ వ్యవస్థ పట్ల తమకు నమ్మకం వుందన్నారు. ఐసిసి ఇటీవల నెతన్యాహ, యోవ్ గాలంట్‌లకు అరెస్టు వారంట్లు జారీ చేసిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. వారిద్దరు యుద్ధ నేరాలకు పాల్పడ్డారని విమర్శించింది. గత 13 మాసాలుగా గాజాలో ఇజ్రాయిల్ మారణహోమం సాగిస్తున్నదని, వేలాదిమందిని పొట్టనబెట్టుకుందని ఇవన్నీ మానవాళికి వ్యతిరేకంగా చేపట్టే యుద్ధ నేరాల కిందకే వస్తాయని విమర్శించింది. పాలస్తీనియన్ల రక్షణకు పిలుపునిస్తూ న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, కెనడాలు సంయుక్తంగా ఒక ప్రకటన జారీ చేశాయి.

## పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులపై

### ఫిర్యాదులకు అంతర్గత కమిటీలు



న్యూఢిల్లీ : అన్ని ప్రభుత్వ విభాగాల్లో, సంస్థల్లోని పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులపై ఫిర్యాదులు చేసేందుకు అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసిసి)లను ఏర్పాటు చేస్తూ చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలను, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. 2013లో లైంగిక వేధింపుల నిరోధక (పిఓఎస్‌హెచ్) చట్టం అమల్లోకి వచ్చినా ఇప్పటికీ తీవ్రమైన లోపాలు నెలకొనడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. ప్రభుత్వాల స్థాయిలో అధికారుల అలసత్వమే దీనికి కారణమని పేర్కొంది. జాతీయ స్థాయిలో ఈ చట్టానికి అందరూ కట్టుబడి వుండేలా చూసేందుకు ఇటువంటి కమిటీల ఏర్పాటు అవసరమని స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ చట్టం దేశవ్యాప్తంగా ఏకరీతిన అమలు కావాలని కోరింది. డిసెంబరు 31కల్లా ప్రతి జిల్లాలో ఒక ఆఫీసర్‌ను నియమించాలని, ఆ అధికారి వచ్చే ఏడాది జనవరి 31కల్లా స్థానిక ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని, తాలుకా స్థాయిల్లో నోడల్ అధికారులను నియమించాలని ఆదేశాలు జారీ చేసింది. పిఓఎస్‌హెచ్ చట్టంలోని సెక్షన్ 26 కింద ఐసిసిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో సర్వే నిర్వహించాలని డిప్యూటీ కమిషనర్లు లేదా జిల్లా మేజిస్ట్రేట్లను కోర్టు ఆదేశించింది. వారు ప్రైవేటు రంగ అధికారులతో మాట్లాడి ఐసిసిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటారని, చట్టబద్ధమైన నిబంధలకు కట్టుబడి వుండేలా చూస్తారని సుప్రీం పేర్కొంది.

## రాహుల్, ప్రియాంకలను అడ్డుకున్న పోలీసులు

లక్నో : సంభాల్ జిల్లాకు వెళుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీలను బుధవారం ఉదయం పోలీసులు అడ్డుకున్నారు. ఢిల్లీ -మీరట్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఘాజీపూర్ సరిహద్దు సమీపంలో వారిని అడ్డుకున్నారు.

రాహుల్, ప్రియాంకల పర్యటన నేపథ్యంలో భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు ఘజియాబాద్ చేరుకోవడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. రాహుల్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రతినిధుల బృందం సంభాల్‌లో పర్యటించనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. నవంబర్ 24న సంభాల్‌లోని మసీదుపై కోర్టు ఆదేశించిన సర్వే హింసాత్మకంగా మారింది. సర్వేను అడ్డుకున్న ఆందోళనకారులపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నలుగురు మరణించారు. దీంతో సంభాల్‌లో బయటి వ్యక్తుల ప్రవేశంతో పాటు పలు ఆంక్షలు విధించింది. గతవారం సమాజ్ వాదీపార్టీకి చెందిన పలువురు ఎంపిలను జిల్లాలోకి ప్రవేశించకుండా పోలీసులు అడ్డుకున్నారు.

# చక్కని ఆరోగ్యం



## పొట్ట గుట్టలా మారిందా.?

ఊబకాయంతో బాధపడుతున్నారా.? మీ పొట్ట గుట్టలా మారిందా.? జర టెన్షన్ పడకండి.. ఈ అలవాట్లు ఉదయం అల్పాహారం వేళ పాటిస్తే.. మీ పొట్ట కూడా కరిగిపోవాల్సిందే.. ఆ టిప్స్ ఏంటి అంటే.? రోజంతా యాక్టివ్‌గా ఉండాలంటే అల్పాహారం అత్యంత ముఖ్యమైనది. అందువల్ల ప్రోటీన్లు అధికంగా ఉండే అల్పాహారంతో రోజును మొదలుపెట్టాలని వైద్యులు అంటుంటారు. ప్రోటీన్లు మనలో ఆకలిని కంట్రోల్ చేస్తుంది. అల్పాహారంలో గుడ్లు, పెరుగు, చీజ్, పప్పు దినుసులు ఉండాలి. వీటిని తింటే అతిగా తినే అలవాటు తగ్గుతుందని డాక్టర్లు చెబుతున్నారు. ఉదయాన్నే శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడం వల్ల జీవక్రియ సక్రమంగా ఉంటుందట. రోజంతా క్రమం తప్పకుండా నీరు తాగడం వల్ల బరువు తగ్గడం, శక్తి పెరగడం జరుగుతుంది. రోజూ 34 నుంచి 68 ఔన్సుల నీరు తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. వెచ్చని నీటితో రోజు ప్రారంభించడం ఆరోగ్యానికి చాలా మంచిదని సిఫార్సు చేస్తున్నారు. శరీరానికి అవసరమైన విటమిన్లలో విటమిన్ డి ఒకటి. ఇది సూర్యకాంతి నుంచి వస్తుంది. కాబట్టి ఉదయాన్నే శరీరానికి సూర్యరశ్మి తగలాలి. విటమిన్ డి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. విటమిన్ డి శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. రోజూ 10 నుంచి 15 నిమిషాలు సూర్యరశ్మిలో ఉండటం వల్ల బరువు తగ్గవచ్చు. రోజువారీ వ్యాయామం చాలా ముఖ్యం. వ్యాయామం చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. ఉదయం వ్యాయామం చేయడం వల్ల శక్తి కూడా పెంపొందుతుంది. ఊబకాయం రాకుండా ఉండాలంటే ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని తినాలి. ఇంట్లో వండిన ఆహారం ఏది తిన్నా బరువు అదుపులో ఉంటుంది. అందువల్ల బరువు పెరిగే అవకాశం తక్కువ.

## నీరు ఎక్కువగా తాగడం వల్ల బరువు తగ్గుతుందా..?



హార్వర్డ్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, తగినంత నీరు త్రాగటం బరువు తగ్గడానికి సహాయపడుతుంది. భోజనానికి ముందు నీరు త్రాగడం వల్ల మీరు కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది.. దీని ద్వారా అతిగా తినడం నిరోధిస్తుంది. నీరు జీవక్రియను పెంచుతుంది.. కేలరీల బర్నింగ్‌ను వేగవంతం చేస్తుంది. బిజీ లైఫ్, అనారోగ్యకరమైన ఆహారం, తీవ్రమైన ఒత్తిడి.. ఇవన్నీ ఎన్నో అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయి.. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న బరువు, ఊబకాయం నేడు చాలా మందికి తలనొప్పిగా మారింది. దీని కారణంగా, వారు తమను తాము ఫిట్‌గా, ఫైన్‌గా ఉంచుకోవడానికి అనేక చర్యలు తీసుకుంటున్నారు. కొందరు జిమ్‌కి వెళ్లి వర్కవుట్ చేస్తే మరికొందరు ఇంట్లోనే బరువు తగ్గడానికి మార్గాలను అన్వేషిస్తున్నారు. ఏవేవో డైట్లను అనుసరిస్తున్నారు.. అలాంటి వాటిలో ఒకటి తాగునీరు%ౌ% నీరు త్రాగడం వల్ల బరువు తగ్గుతుందని, ఫ్యాట్ తగ్గుందని చాలా మంది విశ్వసిస్తారు.. నిజంగా నీళ్లు తాగితే బరువు తగ్గుతారా.? దీని గురించి హార్వర్డ్ నిపుణులు ఏమంటున్నారు..? ఇప్పుడు తెలుసుకోండి. హార్వర్డ్ యూనివర్సిటీ నివేదిక ప్రకారం.. నీరు తాగడం వల్ల బరువు తగ్గడం సులభం అవుతుంది. భోజనానికి ముందు నీళ్లు తాగడం వల్ల బరువు తగ్గవచ్చు. త్వరలోనే దీని ప్రభావం కూడా కనిపిస్తుందని పేర్కొన్నారు.. కానీ బరువు తగ్గాలంటే నీరు త్రాగే సమయాన్ని సరిగ్గా ఉంచుకోవాలి. మీరు తినడానికి కనీసం అరగంట ముందు నీరు త్రాగాలి.. రోజంతా చిన్న మొత్తంలో నీరు త్రాగడం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు కలుగుతాయి.. ఒకేసారి తాగే బదులు రోజంతా కొంచెం కొంచెం నీరు తాగడం చాలా మంచిది. భోజనానికి ముందు నీళ్లు తాగడం వల్ల కడుపు నిండుతుంది.. ఇది అతిగా తినకుండా చేస్తుంది. చాలా సార్లు ప్రజలు అధిక దాహాన్ని ఆకలిగా భావించి ఎక్కువ తింటారు. అటువంటి పరిస్థితిలో, త్రాగునీరు అతిగా తినడం నిరోధిస్తుంది.. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. శరీరంలో సరైన మోతాదులో నీరు తాగడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. ఇది కేలరీలను వేగంగా బర్న్ చేస్తుంది.. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. నీరు త్రాగడం ద్వారా బర్న్ చేయబడిన కేలరీల శాతం..

దాదాపు 30 శాతం పెరుగుతుందని ఒక అధ్యయనంలో తేలింది.

## శరీరంలో ఈ 5 లక్షణాలు కనిపిస్తున్నాయా..?

అధిక కొలెస్ట్రాల్ ఒక తీవ్రమైన వ్యాధి.. దాని లక్షణాలు మొదట కనిపించవు. కానీ కాలక్రమేణా దాని లక్షణాలు శరీరంలో కనిపిస్తాయి. నిర్లక్ష్యం చేస్తే మీ ఆరోగ్యానికి హాని కలుగుతుంది. చెడు కొలెస్ట్రాల్ ఊబకాయంతోపాటు ప్రమాదకరమైన జబ్బుల బారిన పడేలా చేస్తుంది.. అయితే.. చెడు కొలెస్ట్రాల్ సిరల్లో పేరుకుపోతే, మీకు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని అస్సలు నిర్లక్ష్యం చేయకండి కొలెస్ట్రాల్ ప్రాణాంతకంగా మారుతుంది.. దీని లక్షణాలను నిర్లక్ష్యం చేయడం వల్ల గుండెపోటు వస్తుంది. పక్షవాతం వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది.. అంతేకాకుండా ఊబకాయంతోపాటు ఆరోగ్యాన్ని దెబ్బతీసి ప్రమాదకర జబ్బుల బారిన పడేలా చేస్తోంది.



. అయితే.. కొలెస్ట్రాల్ అనేది కణ త్వచాలలో కనిపించే కొవ్వు, జిడ్డుగల స్టెరాయిడ్.. ఇది రక్త సిరల్లో ఫలకం పేరుకుపోవడానికి కారణమవ్వడంతోపాటు రక్తం సరఫరాకు అడ్డంకిని కలిగిస్తుంది. కొలెస్ట్రాల్ ను రెండు రకాలుగా విభజిస్తారు.. అధిక సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ అంటే మంచి కొలెస్ట్రాల్ అని.. తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ అంటే చెడు కొలెస్ట్రాల్ గా పరిగణిస్తారు. చెడు కొలెస్ట్రాల్ సిరల్లో పేరుకుపోతే.. మీకు శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.

వాటిని అస్సలు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.. ఈ క్రింది ఐదు లక్షణాలను గమనించినట్లయితే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. చెడు కొలెస్ట్రాల్ శరీరంలో పేరుకుపోవడం ప్రారంభించినప్పుడు, సగం లేదా మొత్తం తల నొప్పి ప్రారంభమవుతుంది. ఇది తీవ్రంగా ఉంటుంది..

అధిక కొలెస్ట్రాల్ ఉన్న రోగులు ఈ లక్షణాలను ఎప్పటికీ విస్మరించకూడదు.. ఎందుకంటే ఈ లక్షణాల కారణంగా తరువాత స్ట్రోక్ భయం ఉంటుంది. అధిక కొలెస్ట్రాల్ ఉన్న రోగులలో కొన్ని నిర్దిష్ట ఛాతీ లక్షణాలు కనిపిస్తాయి. మీరు దీన్ని అనుకోకుండా విస్మరిస్తే మీకు చాలా ప్రాణాంతకంగా మారుతుంది. మీరు ఛాతీ నొప్పి లేదా ఒత్తిడి వంటి ఏవైనా లక్షణాలను అనుభవిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోవడం ప్రారంభించినప్పుడు, మీ కళ్ళ క్రింద తెల్లటి మచ్చలు కనిపిస్తాయి. ఈ సందర్భంలో, మీరు వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించాలి. శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది..


ఊపిరి ఆడకపోవడం లేదా శ్వాస తీసుకోవడంలో ఇతర రకాల ఇబ్బందులు అధిక కొలెస్ట్రాల్ లక్షణం కావచ్చు. ఇది కాకుండా, ఇది అనేక ఇతర తీవ్రమైన వ్యాధుల లక్షణంగా కూడా ఉంటుంది. అకస్మాత్తుగా అలసట లేదా బలహీనంగా అనిపించడం, మైకము, కాళ్లు గుంజడం, నొప్పి, గోర్లు పసుపు రంగులోకి మారడం, పాదాలు చల్లగా ఉండటం కూడా అధిక కొలెస్ట్రాల్ కు సంకేతం..

అంతేకాకుండా తీవ్రమైన అనారోగ్యానికి సంకేతం కూడా కావొచ్చు.. శరీరంలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించండ

## తరుముకొస్తున్న మరో ప్రాణాంతక వైరస్!

మరో పెను ప్రమాదం వైరస్ రూపంలో తరుముకొస్తుంది. ఇప్పటికే ఆఫ్రికాలో దీని బారీన పడి 15 మంది మరణించారు. ఈ వైరస్ కి చికిత్స కూడా అందుబాటులో లేదు. ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాప్తి చెందుతున్న ఈ వైరస్ ను అడ్డుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని WHO ప్రపంచ దేశాలకు హెచ్చరికలు జారీ చేసింది. నిన్న మొన్నటి వరకు కరోనా వైరస్ సృష్టించిన మారణహోమాన్ని ఇంకా పూర్తిగా మర్చిపోకముందే మరో ప్రాణాంతక వైరస్ దాడికి సిద్ధమైంది. అదే బ్లీడింగ్ ఐ వైరస్. ఇప్పటికే 'బ్లీడింగ్ ఐ' వైరస్ రువాండాలో 15 మందిని పొట్టన పెట్టుకుంది. వందలాది మందికి వేగంగా సోకింది. ఇది వెలుగులోకి వచ్చినప్పటి నుంచి గత రెండు నెలల్లో ఏకంగా 17 ఆఫ్రికన్ దేశాలకు వ్యాపించింది. రువాండా, బురుండి, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, కాంగో, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, గాబన్, కెన్యా, ఉగాండా, బొలీవియా, బ్రెజిల్, కొలంబియా, క్యూబా, డొమినికన్ రిపబ్లిక్, ఈక్వెడార్, గయానా, పనామా, పెరూ దేశాలకు ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికాలు జారీ చేసింది. అంతేకాకండుడా ఈ ప్రాంతాలకు వెళ్లే వారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బ్లీడింగ్ ఐ వైరస్ అంటే ఏమిటి?.. గతంలో దీనిని మార్బర్గ్ హెమరేజిక్ జ్వరం అని పిలిచేవారు. ఇది ప్రాణాంతక అంటువ్యాధి. ఫ్టెరోపోడిడే కుటుంబానికి చెందిన రౌసెట్టస్ ఈజిప్టియాకస్ అనే పండ్ల గబ్బిలం నుంచి ఈ వైరస్ వ్యాపిస్తుంది. ఇన్ఫెక్షన్ వ్యాపించిన రెండు నుంచి 21 రోజులలోపు ఈ వైరస్ లక్షణాలు బయటపడతాయి. అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, అనారోగ్యంతోపాటు కండరాల నొప్పులు దీని ప్రధాన లక్షణాలు. ఈ వైరస్ సోకిన మూడవ రోజు నుండి విరేచనాలు, కడుపునొప్పి, తిమ్మిర్లు, వికారం, వాంతులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. 5 వ రోజు నుండి వాంతులు,

మలంలో రక్తం, ముక్కు, కళ్ళు, చెవులు, నోరు, చిగుళ్ళు నుండి రక్తస్రావం అవుతుంది. రోగలక్షణం ప్రారంభమైన ఎనిమిది నుండి తొమ్మిది రోజుల వ్యవధిలో మరణం సంభవిస్తుంది.



బ్లీడింగ్ ఐ వైరస్ సోకిన వ్యక్తుల రక్తం, స్రావాలు, అవయవాలు, ఇతర శారీరక ద్రవాల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాపిస్తుంది. బ్లీడింగ్ ఐ సోకిన రోగులకు వైద్యం అందిస్తున్న డాక్టర్లు కూడా దీని బారీన పడుతున్నారు. రోగిని ప్రత్యక్షంగా తాకినా ప్రాణాపాయమే. బ్లీడింగ్ వైరస్‌కు ఇప్పటి వరకు ఎలాంటి చికిత్స అందుబాటులో లేదు. టీకాలు లేదా యాంటీవైరల్ చికిత్సలు కూడా లేవు. అయితే రీహైడ్రేషన్‌తో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, రోగలక్షణాలను బట్టి వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

## ఫూల్ మఖానా తింటే ఈ సమస్యలన్నీ దూరం!




రక్తహీనత సమస్యను దూరం చేయడంలో ఫూల్ మఖానా సహాయపడుతుంది. కీడ్నీల్లోని ఆక్సిడేటీవ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. రాళ్లు ఏర్పడకుండా ఫూల్ మఖానా కాపాడతాయి. ఈ విధంగా ఫూల్ మఖానా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. తామర గింజలు వేయించి తినడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. వీటిని మార్కెట్‌లో ఫూల్ మఖానా అని అమ్ముతారు. ఫూల్ మఖానా చూడడానికి తెల్లగా, గుండ్రంగా ఉంటాయి. ఫూల్ మఖానా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. తామర గింజలు తినడం వల్ల శరీరానికి అనేక పోషకాలు అందుతాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి ఎన్నో పోషకాలు అందుతాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి అందే పోషకాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. తామర గింజలు తినడం వల్ల శరీరానికి అనేక పోషకాలు అందుతాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. వీటిని మార్కెట్‌లో ఫూల్ మఖానా అని అమ్ముతారు. ఈ ఫూల్ మఖానాతో చిరుతిళ్లు, కూరలను తయారు చేస్తుంటారు. ఇందులో ప్రోటీన్,ఫైబర్ శాతం అధికంగా లభిస్తుంది. ఫూల్ మఖానాలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. అధిక బరువుతో ఉన్నవారు ఆకలి ఎక్కువగా ఉంటే ఈ మఖానా తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దాంతో పదే పదే తినాలనే కోరిక తగ్గుతుంది. బరువు తగ్గుతారు. ఫూల్ మఖానాలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. దీని తీసుకోవడం వల్ల సులభంగా బరువు సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. అంతేకాకుండా దీని వల్ల నరాల పనితీరు మెరుగుపడుతుందని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ఫూల్ మఖానాలో మెగ్నీషియం ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. ఎముకలను, దంతాలను ధృడంగా ఉంచడంలో కూడా ఫూల్ మఖానా మనకు సహాయపడుతుంది. ప్రతిరోజు వీటిని తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు, వాపులు వంటివి తగ్గుతాయి. ఫూల్ మఖానాతో గుండె పనితీరును మెరుగుపరచడంలో ఫూల్ మఖానా ఎంతో మేలు చేస్తుంది. ఇందులోని మెగ్నిషియం, గల్లిక్ యాసిడ్స్ గుండెపోటు వంటి వ్యాధులను తగ్గిస్తుంది. రక్తహీనత సమస్యను దూరం చేయడంలో ఫూల్ మఖానా సహాయపడుతుంది. కీడ్నీల్లోని ఆక్సిడేటీవ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. రాళ్లు ఏర్పడకుండా ఫూల్ మఖానా కాపాడతాయి. ఈ విధంగా ఫూల్ మఖానా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు.

## దానిమ్మ ఆకులతో ఆరోగ్యం

దానిమ్మ ఆకులులో ఉన్న విటమిన్ సి, ఆంటియాక్సిడెంట్లు జుట్టు, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచటంలో సహాయపడుతాయి. దానిమ్మ ఆకులు జుట్టు ను బలంగా, చక్కని రంగులో ఉంచటంలో సహాయపడుతాయి. దానిమ్మ ఆకులు చర్మాన్ని మెరిసే.. దానిమ్మ ఆకులో విటమిన్ సి, కాల్షియం, మెగ్నీషియం, పోటాషియం, ఐరన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ పదార్థాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతాయి. రక్తంలో ఉన్న కొలెస్ట్రాల్, ట్రిగ్లిసెరైడ్లను తగ్గించి, రక్తపోటు నియంత్రించడంలో సహాయపడుతాయి. దానిమ్మ ఆకుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ పదార్థాలు క్యాన్సర్‌కు కాణమయ్యే కణాలను త్వరగా పెరగకుండా ఆపటంలో సహాయపడుతాయి. దానిమ్మ ఆకులు రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, పెద్దప్రేగు కాన్సర్ ల చికిత్సలో కూడా సహాయపడుతాయి. దానిమ్మ ఆకుల కషాయాన్ని ఆయుర్వేదంలో కుష్టు వ్యాధి, చర్మ వ్యాధులను నయం చేయడానికి ఉపయోగిస్తారు. దురద, తామర వంటి చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడుతుంటే దానిమ్మ ఆకులను పేస్ట్ చేసి రాసుకుంటే నయమవుతుంది. అంతేకాకుండా శరీరంపై పుండ్లు, గాయాలు త్వరగా తగ్గుతాయి. రోజుకు రెండుసార్లు తీసుకుంటే, సీజనల్



దగ్గు, జలుబు సమస్య నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, విరేచనాలు వంటి సమస్యలు తరచుగా వస్తుంటే దానిమ్మ ఆకుల రసాన్ని రోజుకు రెండుసార్లు సేవించవచ్చు. అలాగే, చెవి ఇన్ఫెక్షన్లతో బాధపడేవారు దానిమ్మ ఆకులను ఉపయోగించవచ్చు. ఈ ఆకు రసాన్ని నువ్వులు లేదా ఆవనూనెతో కలిపి రెండు చెవుల్లో 2 చుక్కలు వేస్తే చెవి నొప్పి, ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. నోటి దుర్వాసన, చిగుళ్ల సమస్య, నోటిపూత ఉంటే దానిమ్మ ఆకుల రసాన్ని నీళ్లలో కలిపి ఆ నీటితో పుక్కిలించాలి. ఇది నోటి సమస్యలను నివారిస్తుంది.





# సినిమా






## ఐదేళ్ల నుంచి ఒకే హీరోయిన్


### పుష్ప 2 ది రూల్ ఈవెంట్‌లో అల్లు అర్జున్

టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ డైరెక్టర్ సుకుమార్ కాంపౌండ్ నుంచి వస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు మేకర్స్. ఈవెంట్‌లో అల్లు అర్జున్ శ్రీవల్లిగా నటించిన రష్మిక మందన్నా గురించి మాట్లాడిన మాటలు నెట్టింట రౌండప్ చేస్తున్నాయి. ఈ సినిమా గురించి చెప్పాలంటే శ్రీవల్లి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందే. గత ఐదేళ్ల నుంచి నేను పనిచేస్తున్న ఒకే ఒక హీరోయిన్ రష్మిక మందన్నా. నాకు ఈ అమ్మాయి తప్ప వేరే హీరోయిన్‌తో పనిచేసే అవకాశం లేకుండా పోయింది. అమ్మాయిలకు ప్రాముఖ్యత ఇవ్వడం చాలా ముఖ్యం.. మీతో ఓ విషయం చెప్పాలనుకుంటున్నా. రెండు రోజులు పీలింగ్స్ సాంగ్ షూట్ చేస్తున్నాం. మీరు నమ్మరు. దాదాపు రాత్రి 2 గంటలకు ప్యాకప్ అయితే.. మళ్లీ ఉదయాన్ని 8 గంటలకు సెట్‌కు రావాలి. నేనన్నా 8:50కి సెట్స్‌కు వచ్చా.. కానీ రష్మిక మాత్రం 8:30 గంటలకే సెట్‌కు వచ్చేసింది. రెండు రోజులు కంటిన్యూగా షూట్ చేస్తే.. మూడో రోజు చెన్నై ఫంక్షన్‌లో ఆగి చూసినప్పుడు తన కండ్లంతా ఎర్రగా అయి పడుకోలేదు. వ్యక్తిగతంగా ఫీలయితే తప్ప ఏ ప్రొఫెషనల్ కూడా డే అండ్ నైట్ అంతలా కష్టపడరు. సినిమా కోసం రష్మిక ఐదేళ్లు పడ్డ కష్టం ఒక ఎత్తు.. చివరి 30 రోజులు మరొక ఎత్తు. ఇలాంటి అమ్మాయిలతో కదా మనం పనిచేయాల్సింది.. అంటూ రష్మిక మందన్నాను ఆకాశానికెత్తేశాడు అల్లు అర్జున్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## మీసం మెలేస్తున్న హరిహరవీరమల్లు.. పవన్

### కల్యాణ్ నయా ఫొటోషూట్ చాలా స్పెషల్


టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ అభిమానులకు ఇచ్చిన మాట ప్రకారం ఓ వైపు ఏపీ డిప్యూటీ సీఎంగా విధులు నిర్వర్తిస్తూనే.. మరోవైపు సినిమాల షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నాడు. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి జ్యోతి కృష్ణ డైరెక్షన్‌లో వస్తున్న పీరియాడిక్ డ్రామా హరి హర వీరమల్లు రాజకీయపరమైన బిజీ షెడ్యూల్ మధ్య లాంగ్ టైం పెండింగ్ వర్క్ కోసం కొన్ని గంటలు.. అంటూ సోషల్ మీడియా ద్వారా ఫొటోషూట్‌లో పాల్గొన్న విషయాన్ని షేర్ చేశాడు పవన్ కల్యాణ్. ఇప్పటిదాకా చేసిన వాటి కంటే ఈ ఫొటోషూట్ చాలా ప్రత్యేకం. ఎందుకంటే తాజా షూట్ కోసం భారతీయ తొలి పొటోమెట్రిక్ 3 డీ స్కానింగ్ టెక్నాలజీ వినియోగించారు. షూట్‌కు ముందు ఓ సెల్ఫీ కూడా దిగాడు పవన్ కల్యాణ్. రౌండప్ చేసిన లైట్లు, కెమెరాల మధ్య మీసం మెలేస్తున్న హరిహరవీరమల్లు విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ త్వరలోనే కొత్త షెడ్యూల్‌లో పాల్గొనబోతున్నాడు. ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్.




## ఓటీటీలోకి సూర్య కంగువ.. స్ట్రీమింగ్ టైం ఫిక్సయినట్టే..!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం కంగువ శివ దర్శకత్వంలో పాన్ ఇండియా చిత్రంగా వచ్చిన ఈ మూవీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్య సినిమాగా విడుదలైంది. నవంబర్ 14న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళంతోపాటు వివిధ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా రిలీజైన ఈ చిత్రానికి మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా కంగువ డిజిటల్ స్ట్రీమింగ్‌కు సంబంధించిన న్యూస్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో కంగువ డిసెంబర్ 12న ప్రీమియర్ కానుంది. అంటే థియేటర్లలోకి వచ్చిన నెల రోజులకు ఓటీటీలోకి రాబోతుందన్నమాట. అయితే దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఒకవేళ ఇదే నిజమైతే థియేటర్లలో మిస్సయిన ప్రేక్షకులు కంగువను ఇక ఓటీటీలో చూసేయొచ్చన్నమాట. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. బాబీ డియోల్ విలన్‌గా నటించాడు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కించాయి. ఫ్రెంచ్, స్పానిష్, ఇంగ్లీష్ సహా ఎనిమిది భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.






## శివాజీ మహారాజ్‌గా కాంతార హీరో.. రిషబ్ శెట్టి స్టన్నింగ్ లుక్ వైరల్

కాంతార సినిమాతో కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు హీరో రిషబ్ శెట్టి ఈ స్టార్ యాక్టర్ ఇప్పటికే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో జై హనుమాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో క్రేజీ బయోపిక్‌తో అందరినీ సర్‌ప్రైజ్ చేస్తున్నాడు. రిషబ్ శెట్టి నటిస్తోన్న బయోపిక్ శివాజీ మహారాజ్. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఖడ్గం చేత బట్టిన శివాజీ మహారాజ్‌గా వీరత్వం ఉట్టిపడే లుక్‌లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు రిషబ్ శెట్టి. లెజెండరీ మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ నేపథ్యంలో హిస్టారికల్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీని సందీప్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నాడు. అంతేకాదు ఈ చిత్రాన్ని 2027 జనవరి 1న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఇది సినిమా కంటే ఎక్కువగా ఉండబోతుంది. అపారమైన అసమానతలను అధిగమించి.. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి శాశ్వతమైన వారసత్వాన్ని సృష్టించిన యోధుడికి నివాళిగా వస్తోందని మేకర్స్ తెలియజేశారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుంది.

# రోగాన్ని కనిపెట్టారు సరే.. చికిత్స చేసేదెవరు

సార్వత్రిక ఎన్నికల్లో వంద లోక్‌సభ స్థానాల్లో గెలుపొంది ప్రతిపక్ష హోదా సాధించిన కాంగ్రెస్ ఆ తర్వాత పలు రాష్ట్రాల్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో చెప్పుకోదగ్గస్థాయిలో సత్తా చాటలేకపోయింది. జమ్మూకశ్మీర్, జార?ండ్‌లో ఇండియా కూటమి విజయం సాధించినప్పటికీ ఆ రెండు చోట్ల రెండు ప్రాంతీయ పార్టీలు బలంగా ఉండగా.. కాంగ్రెస్ మైనర్ పార్టనర్‌గా మాత్రమే ఉంది. ఇక హర్యానా, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో తప్పకుండా గెలుస్తామనుకున్న కాంగ్రెస్ కూటమికి భంగపాటు తప్పలేదు. మహారాష్ట్రలో ఇండియా కూటమిలోని ఏ భాగస్వామ్య పక్షానికి ప్రతిపక్ష హోదాకు అవసరమైన సీట్లు దక్కలేదు. దీంతో పార్టీలో అసలు ఏం జరుగుతుందో ఎవరికి అర్థంకాని పరిస్థితి నెలకొంది. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమిపై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇటీవల సమావేశమైంది. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఎట్టకేలకు పార్టీకి పట్టిన అసలు రోగాన్ని కనుకొన్నారు. వర్గపోరు కాంగ్రెస్‌లో అతిపెద్ద బలహీనతగా ఖర్గే పేర్కొన్నారు. వర్గపోరు కారణంగా పార్టీ తీవ్రంగా నష్టపోతుందని, సొంతపార్టీ నేతలే కుమ్ములాటలకు దిగుతుంటే బీజేపీ వంటి పార్టీతో ఎలా పోరాడటామంటూ సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే ప్రస్తావించినట్లు తెలుస్తోంది. సమైక్యంగా ఉంటేనే బలంగా ఉంటాం అనే నినాదాన్ని అమలు చేయాలని ఖర్గే ప్రతిపాదించినప్పటికీ.. పార్టీలో నేతల మధ్య విబేధాలను పక్కనపెట్టి.. అందరినీ ఏకతాటిపైకి ఖర్గే తీసుకురాగలరా అనే ప్రశ్న తలెత్తుతోంది.



### ఖర్గే కొత్త ఫార్ములా

హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై సమీక్షించుకునేందుకు ఇటీవల జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సమక్షంలో మల్లికార్జున్ ఖర్గే పార్టీ బలహీనతలను బయటపెట్టారు. ప్రస్తుత సమస్యల నుంచి బయటపడాలంటే నాయకులంతా ఐక్యంగా ఉండాలని, ఐక్యంగాఉంటే సురక్షితంగా ఉంటామనే నినాదాన్ని ఖర్గే ఇచ్చారు. ఇప్పటికే మహారాష్ట్రలో విడిపోతే చెడిపోతాం అనే నినాదంతో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. మెజార్టీ వర్గాన్ని ఏకతాటిపైకి తీసుకురావడంలో కొంచెంలో కొంచెం బీజేపీ సక్సెస్ కావడంతోనే ఏకపక్ష ఫలితాలు వచ్చాయనే చర్చ జోరుగా సాగింది. ఈ తరుణంలో సమైక్యంగా ఉంటే బలంగా ఉంటామంటూ ఖర్గే ఇచ్చిన నినాదాన్ని హస్తం పార్టీ నేతలు ఎంతవరకు ఫాలో అవుతారనేది వేచి చూడాలి.

### ఓటమిపై సమీక్ష

2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎంతో ఉత్సాహంగా పార్టీ కనిపించిందని, బీజేపీ ఒంటరిగా అధికారానికి అవసరమైన మెజార్టీ సాధించకుండా అడ్డుకోగలిగామని.. ఆ తర్వాత జరిగిన శాసనసభ ఎన్నికల్లో పార్టీ ఆశలన్నీ అడియాసలయ్యాయని మల్లికార్జున్ ఖర్గే సమావేశంలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల ఫలితాల నుంచి నేర్చుకున్న గుణపాఠాలను గుర్తుచేసుకుంటూ సంస్థాగతంగా క్షేత్రస్థాయిలో అన్ని బలహీనతలు, లోపాలను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఖర్గే దిశానిర్దేశం చేశారు. పరస్పరం ఐక్యత లేకపోవటం, సొంతపార్టీ నేతల మధ్య పరస్పరం వ్యతిరేక ప్రకటనలే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అసలు కారణమని ఖర్గే తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఐక్యత లేకపోవడమే తమ ఓటములకు కారణమని చెప్పిన ఖర్గే.. ఆ రోగానికి ఎంతవరకు చికిత్స చేయగలరో చూడాలి మరి.

# ఎడతెగని సస్పెన్స్..
# షిండేను కలిసిన ఫడ్నవిస్

**ముంబై:** మహారాష్ట్రలో 'మహాయుతి' కూటమి కొత్త ప్రభుత్వ సారథి ఎవరనే సస్పెన్స్ కొనసాగుతున్న నేపథ్యంలో ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే (%జుఎఅఫ్త్ర రాష్ట్రఅఅసవ%)ను బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవిస్ సీఎం అధికారిక నివాసమైన 'వర్ష' బంగ్లాలో మంగళవారం సాయంత్రం కలుసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కాగా, మంగళవారం ఉదయం వైద్య పరీక్షల నిమిత్తం థానేలోని జూపిటర్ ఆసుపత్రిలో చికిత్స పొందిన షిండే సాయంత్రమే డిశ్చార్జి అయ్యారు. అనంతరం నేరుగా ముంబై వర్ష రెసిడెన్స్‌కు చేరుకున్నారు. డిసెంబర్ 5న 'మహాయుతి' కూటమి సర్కార్ ప్రమాణస్వీకారానికి ముంబైలోని ఆజాద్ మైదానం ఓవైపు ముస్తాబవుతుండగా, ఉదయం నుంచి కూటమి ముఖ్య నేతలు ముగ్గురు వేర్వేరు సిటీల్లో ఉండటం చర్చనీయాంశమైంది. దేవేంద్ర ఫడ్నవిస్ ముంబైలో ఉండగా,



థానేలో షిండే, ఢిల్లీలో ఎన్సీపీ నేత అజిత్ పవార్ ఉన్నారు. ఈ నేపథ్యంలో షిండే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ కావడం, తన అధికారిక నివాసానికి చేరుకోవడం, ఆయనను ఫడ్నవిస్ కలుసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రమాణస్వీకారానికి జరుగుతున్న సన్నాహాలను షిండేకు ఫడ్నవిస్ వివరించినట్టుగా తెలుస్తోంది.

### బీజేపీ కీలక సమావేశం

మరోవైపు, బీజేపీ లెజిస్లేచర్ పార్టీ డిసెంబర్ 4న సమావేశం కానుంది. దీనికి కేంద్ర పరిశీలకులుగా నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ హాజరవుతున్నారు. ఈ సమావేశంలో బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతను ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నారు. ఆయనే కొత్త సీఎంగా పగ్గాలు చేపడతారు. రెండోసారి సీఎం పదవిని షిండే ఆశించినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో ఏకైక పెద్దపార్టీగా నిలిచిందున బీజేపీకే ఈసారి సీఎం పదవి దక్కాలని ఆ పార్టీ అధిష్ఠానం నిర్ణయంగా ఉంది. అధికారికంగా కొత్త సీఎం పేరు బీజేపీ లెజిస్లేచర్ పార్టీ సమావేశానంతరం బుధవారంనాడు ప్రకటించే అవకాశం ఉంది.

# స్టాలిన్‌కు ప్రధాని హామీ

**న్యూఢిల్లీ :** ఫంగల్' తుఫాను తమిళనాడులో భారీ విధ్వంసం సృష్టించింది. భారీ వర్షాలు, తుఫాను కారణంగా వరదలు రాష్ట్రంలో భారీ నష్టం కలిగించాయి. ఈ బీభత్సంలో చాలా మంది మరణించారు. రాష్ట్రంలో సంభవించిన విపత్తు, అక్కడి పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. రాష్ట్రానికి అన్ని విధాలా సాయం చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మంగళవారం ముఖ్యమంత్రి స్టాలిన్‌తో ప్రధాని మోదీ మాట్లాడారని, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వరదల పరిస్థితిపై సమాచారం అందుకున్నారని ప్రభుత్వానికి సంబంధించిన అధికారిక వర్గాలు తెలిపాయి. స్టాలిన్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తమిళనాడులోని ఉత్తర ప్రాంతంలోని విల్లుపురం జిల్లాలో సోమవారం భారీ నుంచి అతిభారీ వర్షాల కారణంగా అపూర్వమైన వరదలు సంభవించాయి. వంతెనలు, రోడ్లు నీటమునిగడంతో పలు గ్రామాలు, నివాస కాలనీలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేల ఎకరాల్లో వేసిన పంటలు కూడా నీట మునిగాయి. ఇదిలా ఉండగా, తిరువణ్ణామలైలో డిసెంబర్ 1 రాత్రి కురిసిన వర్షాల సమయంలో బురద జారడం, కొండపై నుండి పడిన రాయి కారణంగా ఐదు మృతి చెందారు. అంతకుముందు సోమవారం ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ, ఫెంగల్ తుఫాను రాష్ట్రంలో భారీ విధ్వంసం సృష్టించిందని అన్నారు. 2,000 కోట్ల మధ్యంతర సాయాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రధాని మోదీని కోరారు. దెబ్బతిన్న మౌలిక సదుపాయాలు, జీవనోపాధిని తాత్కాలిక పునరుద్ధరణకు పరిపాలన ద్వారా ఈ మొత్తాన్ని ఉపయోగిస్తామని ఆయన చెప్పారు. ఫెంగల్ తుఫాను గత నెల నవంబర్ 23న అల్పపీడనంగా ఏర్పడి దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడులోని 14 జిల్లాల్లో భారీ విధ్వంసం సృష్టించింది. తొలుత తిరువారూరు, తంజావూరు, మైలాడుతురై, నాగపట్నం జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయని ప్రధాని మోదీకి రాసిన లేఖలో సీఎం స్టాలిన్ తెలిపారు. దీంతో పాటు రాజధాని చెన్నై, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు, కాంచీపురం,



విల్లుపురం తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఆ తర్వాత డిసెంబర్ 1న ఈ ప్రాంతాల్లో తుపాను తాకడంతో కడలూరు, కళ్లకురిచ్చి, విల్లుపురం, తిరువణ్ణామలైలో రోడ్లు, విద్యుత్ లైన్లకు భారీ నష్టం వాటిల్లింది. గంటకు 90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయడంతో పలుచోట్ల నేలకొరిగాయి. దీంతో పాటు అంతర్భాగంలోని ధర్మపురి, రాణిపేట, కృష్ణగిరి, వేలూరు, తిరుపత్తూరు జిల్లాల్లో కూడా భారీ వర్షాలు, వరదల వల్ల భారీ నష్టం వాటిల్లింది. ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా దాదాపు 69 లక్షల కుటుంబాలు, 1.5 కోట్ల మంది ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. సిఎం స్టాలిన్ ప్రకారం, తిరువణ్ణామలై, విల్లుపురం, కళ్లకురిచి జిల్లాల్లో ఒక్క రోజులో మొత్తం సీజన్ సగటు (50 సెం.మీ కంటే ఎక్కువ) కు సమానమైన వర్షపాతం నమోదైంది. దీని కారణంగా ఇక్కడ వరదలు వంటి పరిస్థితి ఏర్పడింది. మౌలిక సదుపాయాలు, పంటలకు భారీ నష్టం జరిగింది. ఈ జిల్లాల్లో సహాయ, సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు సీనియర్ మంత్రులు, అధికారులను నియమించగా, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్‌ఎఫ్) 9 బృందాలు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డిఆర్‌ఎఫ్) 9 బృందాలను మోహరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నష్టాలను ప్రాథమికంగా అంచనా వేసినప్పుడు తాత్కాలిక పునరుద్ధరణ ప్రయత్నాలకు దాదాపు రూ.2,475 కోట్లు అవసరమని తేలిందని సీఎం చెప్పారు.

## సీఈసీ, ఈసీ నియామకాలపై పిటిషన్ బెంచ్ నుంచి తప్పుకున్న సీజేఐ జస్టిస్ ఖన్నా..!



భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎన్నికల కమిషనర్స్ నియామకాలకు సంబంధించిన కమిటీ నుంచి సీజేఐని మినహాయించడాన్ని వ్యతిరేకిస్తూ పిల్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై విచారించే ధర్మాసనం సంజీవ్ ఖన్నా వైదొలిగారు. సెక్షన్–7 అమలుపై స్టే విధించాలంటూ ఓ ఎన్జీవో సహా ఇతర సంస్థలు పిటిషన్‌ను దాఖలు చేశాయి. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌తో ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది.
ఈ కేసులో గతంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని బెంచ్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు గోపాల్ శంకరనారాయణ్, ప్రశాంత్ భూషణ్ ఈ అంశాన్ని ప్రస్తావించగా.. దీనికి సీజేఐ స్పందిస్తూ ప్రస్తుతం వాదనలను వినలేమన్నారు. బెంచ్ నుంచి వైదొలిగారు. శీతాకాలం విరామం తర్వాత కేసును సుప్రీంకోర్టులోని మరొక బెంచ్ విచారిస్తుందని పేర్కొన్నారు. అప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం సహా స్వచ్ఛంద సంస్థలు స్పందన చెప్పాలని ఆదేశించారు.

## పెళ్లి పీటలపై నుంచి మాటిమాటికి బాత్రూమ్‌కు పెళ్లికొడుకు.. విషయం తెలిసి వధువు కుటుంబం షాక్..!



అక్కడ అంగరంగవైభవంగా పెళ్లి జరుగుతోంది..! పెళ్లికూతురు, పెళ్లి కొడుకు వేదికపై పెళ్లిపీటల మీద కూర్చుని ఉన్నారు..! ఇరువురి కుటుంబాల సమక్షంలో పెళ్లి తంతు కొనసాగుతోంది..! బంధుమిత్రులంతా వేదిక ముందు ఆసీనులై పెళ్లి వేడుకను వీక్షిస్తున్నారు..! అంతా సజావుగా సాగుతున్న సమయంలో పెళ్లి కొడుకు చేసిన పని ఆ పెళ్లి రద్దుకు దారితీసింది. దేశ రాజధాని ఢిల్లీలోని సాహిబాబాద్ ఏరియాలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పెళ్లి వేడుకలో భాగంగా వధూవరులిద్దరూ వేదికపైకి వచ్చారు. ఒకరికొకరు పూలదండలు వేసుకున్నారు. ఆ తర్వాత పెళ్లిపీటల మీద ఆసీనులపై పురోహితుడి సూచనల ప్రకారం పెళ్లి తంతును కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో పెళ్లికొడుకు వాష్‌రూమ్‌కు అని చెప్పి వెళ్లాడు. ఆ తర్వాత తిరిగొచ్చి కాసేపటికి మళ్లీ వాష్‌రూమ్‌కు అని చెప్పి వెళ్లిపోయాడు. మళ్లీమళ్లీ అలాగే వెళ్తుండటంతో పెళ్లి కూతురుకు అనుమానం వచ్చింది. మాటిమాటికి వాష్‌రూమ్‌కు ఎందుకు వెళ్తున్నాడో కనిపెట్టండి అంటూ తన కుటుంబీకులకు కనుసైగ చేసింది. దాంతో పెళ్లికొడుకు చేస్తున్న పని తెలుసుకుని వధువు కుటుంబీకులు ఖంగుతిన్నారు. వాష్‌రూమ్ పేరు చెప్పి పెళ్లి కొడుకు వేదిక వెనుకాల స్నేహితులతో కలిసి మద్యం సేవిస్తున్నాడు. విషయం తెలుసుకున్న పెళ్లి కూతురు అతడిని తాను పెళ్లి చేసుకోనని తేల్చి చెప్పింది. వరుడు మెడలో వేసిన పూలమాలను విసిరికొట్టింది. దాంతో వధూవరుల కుటుంబాల మధ్య గొడవ మొదలైంది. ఒకరినొకరు దూషించుకోవడమేగాక కొట్టుకున్నారు. ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. రంగంలోకి దిగిన పోలీసులు ఇరు కుటుంబాలకు సర్దిచెప్పి అక్కడి నుంచి పంపించేశారు. పెళ్లి రద్దయిపోయింది. శుభమా అంటూ పెళ్లి జరుగుతున్న వేళ పెళ్లికొడుకు చేసిన పిచ్చిపని తీవ్ర గందరగోళానికి దారితీసింది. పీటల మీదే పెళ్లి ఆగిపోవడానికి కారణమైంది.

## డిసెంబర్ 5న మహా సీఎం ప్రమాణం

**ముంబై :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతికి భారీ మెజారిటీ రావడంతో ముఖ్యమంత్రి ఎవరనే విషయంలో తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. 132 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి అవుతారని, శివసేనకు చెందిన ఏక్‌నాథ్ షిండే, ఎన్‌సిపికి చెందిన అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రులు అవుతారని పార్టీవర్గాలు తెలిపాయి. ఫడ్నవీస్ పేరును ఖరారు చేస్తూ భారతీయ జనతా పార్టీ హైకమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే అందరూ ఊహిస్తున్న పేరే వస్తుందా, లేక ఆశ్చర్యంగా కొత్త పేరు తెరపైకి వస్తుందా?? అనేదీ హాట్ టాపిక్‌గా మారింది. ఎట్టకేలకు బీజేపీ నేత గిరీష్ మహాజన్ మధ్యవర్తిత్వంతో డిప్యూటీ సీఎం పదవికి మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే అంగీకరించారు. సమాచారం ప్రకారం, షిండేకు పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ శాఖ వంటి పెద్ద మంత్రిత్వ శాఖలు ఇవ్వవచ్చని తెలుస్తోంది. అజిత్ పవార్ ఆర్థిక శాఖను పొందే అవకాశం ఉంది. గిరీష్ మహాజన్‌తో షిండే గ్రూపు ఎంపీల సమావేశం తర్వాత మహాయుతి సంక్షోభానికి తెరపడింది. షిండే మంగళవారం మధ్యాహ్నం థానే నుంచి ముంబైలోని వర్షా బంగ్లాకు వెళతారని, వచ్చే మూడు రోజుల పాటు తాత్కాలిక ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తారని సంబంధిత వర్గాలు తెలిపాయి. మహాయుతి నేతలు ఆజాద్ మైదాన్‌కు వెళ్లి డిసెంబర్ 5న ప్రమాణస్వీకారోత్సవం ఎక్కడ జరగాలో పరిశీలించనున్నారు. అంతకుముందు సోమవారం, మహారాష్ట్ర లెజిస్లేటివ్ పార్టీ సమావేశానికి కేంద్ర పరిశీలకులుగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీలను బీజేపీ హైకమాండ్ నియమించింది. మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వ ప్రమాణస్వీకారోత్సవం గురువారం సాయంత్రం 5 గంటలకు ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో జరుగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్‌కులే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా , బీజేపీ అధ్యక్షుడు జె.పి. నడ్డాతో పాటు అధికార ఎన్డీయే కూటమికి చెందిన అగ్రనేతలు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ హాజరయ్యే అవకాశం ఉంది. రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 16 నుంచి 24 వరకు జరిగే అవకాశం ఉంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 'మహాయుతి' కూటమి భారీ మెజారిటీ సాధించింది. మహాకూటమిలో భాగమైన బీజేపీ 132 సీట్లు, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 57 సీట్లు, అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) 41 సీట్లు గెలుచుకున్నాయి

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.